ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఆగస్టు7, 2005

సుత్తివేలు
సినీకబుర్లు

అయోడిన్ - ఆరోగ్యం



కారులు "షి" కారులు

హ్యాపీ బర్త్‌డే

7.8.2005 నుంచి 13.8.2005 వరకు

డి. దీప్తి
1సం॥, ఆగస్టు-2004
సునీత-లక్ష్మీనారాయణ
గుంటూరు

మసనం శ్రీవైష్ణవి
4సం॥, ఆగస్టు-2001
భవాని-పాండురంగారావు
హైదరాబాద్

ఎ. డింపు
7సం॥, 7.8.1998
ఉపేంద్రమ్మ-కృష్ణ
పిండిప్రోలు-ఖమ్మం

ఎన్. తారకేశ్వరి
5సం॥, 7.8.2000
అనసూయమ్మ-శ్రీనివాస్
రేమద్దుల-మ॥నగర్

మధురు
5సం॥, 7.8.2000
అబ్బాస్‌బీ-సలాం
కంచికచర్ల-కృష్ణా

ఎస్. నిఖిల్
2సం॥, 7.8.2003
పార్వతి-అర్జున్
పడవాడ-విశాఖ

చౌడె మౌర్యశ్రీత్
ఆగస్టు-8
సరిత-సత్యనారాయణ
మధిర-ఖమ్మం

కె. హరిచందన
6సం॥, 9.8.1999
లత-రవిప్రసాద్
షాబాద్-రంగారెడ్డి

కె. లక్ష్మీమౌనిక
3సం॥, 9.8.2002
నాగపద్మజ-గున్నేశ్వరరావు
తాడెపల్లిగూడెం-ప॥గో॥

పి. సాయితేజ
7సం॥, 9.8.1998
శోభారాణి-రమేష్
నిర్మల్-ఆదిలాబాద్

కె. సాయికుమార్
8సం॥, 10.8.1997
లక్ష్మి-త్రినాధరావు
తుమ్మవీధి-శ్రీకాకుళం

సిహెచ్. వెంకట మణి సాయిరామ్
1సం॥, 10.8.2004
రాజేశ్వరి-ప్రభాకర్
కృష్ణలంక-కృష్ణా

ఎ.పింకి
3సం॥, ఆగస్టు-2002
రజిని-విజయరాజ్
అడ్డగుట్ట-సికింద్రాబాద్

ఎన్. యశోధర
5సం॥, 10.8.2000
మెంకటరమణ
ముదిగుబ్బ-అనంతపురం

బి. రుచిత
2సం॥, 10.8.2003
కుమారి-జగదీశ్వరరెడ్డి
యాగంటిపల్లె-కర్నూలు

ఎన్. అలేఖ్య
2సం॥, 11.8.2003
నాగభవాని-ప్రసాద్
సాయినగర్-సింహచలం

హరిచందన
1సం॥, 11.8.2004
రాణి-జగదీశ్వర్
రామన్నపేట-నల్లగొండ

పి. లహరి
1సం॥, 12.8.2004
స్వప్న-శ్రీనివాస్
కేసముద్రం-వరంగల్

వై. శ్రద్ధ
1సం॥, 12.8.2004
గౌరి-శ్రీనివాస్
తాడేపల్లిగూడెం-ప॥గో

కె. గణేష్
సుజాత-నర్సిములు
ధన్వాడ

వివేక్
1సం॥, ఆగస్టు-2004
స్వరూప-గురుజీ
నంసూర్-ఆదిలాబాద్

సిహెచ్. రినీత్
2సం॥, ఆగస్టు-2003
దీపలత-సురేష్
పామూరు-ప్రకాశం

పి. కీర్తిశ్రీ
3సం॥ ఆగస్టు-2002
విజయలక్ష్మి-శ్రీనివాసరావు
మధిర-ఖమ్మం

టి. రాజేందర్
9.8.1997
పుష్పరాణి-సాంబశివరావు
హైదరాబాద్

పి. సాయిగోపినాథ్
విజయలక్ష్మి-శ్రీనివాసరావు
మధిర-ఖమ్మం

హజ్రబేగం
జరాసగమ్-అజీముద్దీన్
జహీరాబాద్

ఉమ్ రుమా అలీమ్
రజియాబేగం-మొహ్మద్ అలీమ్
మహబూబ్‌నగర్

బి. ప్రత్యూష్
లలితకుమార్-సురేష్‌బాబు
వాసుదేవ పట్నం-శ్రీకాకుళం

బి. స్రవంతి
సత్తమ్మ-సత్యనారాయణ
గౌడవెల్లి-రంగారెడ్డి

శేక్ మహబూబ్
2సం॥ ఆగస్టు-2003
రెహనాబేగం-శఫీయోద్దీన్
కుప్పానగర్-మెదక్

సి. సోని
అనిత-కడపరాయుడు
ధన్వాడ-మ॥నగర్

ఈ వారం అతిథి



మన అతిథి గురించి...

పేరు	- ఎబికె. ప్రసాద్
పుట్టిన ఊరు	- ఉప్పలూరు, కృష్ణాజిల్లా
తేది	- 1935 ఆగస్టు1
విద్య	- బిఎ
వృత్తి	- (జర్నలిజం), ప్రస్తుతం రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు
నచ్చిన వ్యక్తి	- కారల్ మార్క్స్, మహాత్మాగాంధీ
నచ్చని అంశం	- స్వార్థం, కపటం
హాబీ	- నిరంతర అధ్యయనం

అవినీతి వ్యవస్థ నుండి బయటపడాలి!

స్వాతంత్ర్యం సిద్ధించి 58 సంవత్సరాలు గడిచినా ఈ వ్యవస్థలో అవినీతి అంతకంతకూ పెరుగుతూనే ఉందికాని తరగడం లేదు. స్వాతంత్ర్య కాలంనాటి ఆదర్శాలు, నైతిక విలువలూ ప్రస్తుత రాజకీయనాయకుల్లో పూర్తిగా అడుగంటాయి. వారి మాటలు కోటలు దాటినా ఆచరణ గడప దాటలేదు. ఈ వ్యవహారం గుంటపూలు పూచిన చందంగా ఉంది. ఎక్కడ చూసినా స్వార్థ ప్రయోజనాలు మితిమీరి పోయాయి. వీటన్నింటికీ తోడుగా స్వాతంత్ర్య సమర లక్ష్యానికి విరుద్ధంగా, కాంగ్రెస్ 'లాహోర్, కరాచీ' తీర్మానాలకు విరుద్ధంగా నేటి నాయకత్వం బరితెగించి నడుచుకుంటోంది. అంతేకాకుండా జాతిపిత మహాత్మాగాంధీ ఆశలను, భగత్ సింగ్ ప్రభృతుల ఆకాంక్షలు, త్యాగాలను మట్టిపాలు చేస్తోంది. ముఖ్యంగా గాంధీజీ మూడు విప్లవాలు ఆశించారు. వీటిలో రాజకీయ స్వాతంత్రం, ఆర్థిక, సాంఘిక విప్లవాలు ప్రధానమైనవి. వీటిలో ఇప్పటి వరకు శాసించింది ఒక్క రాజకీయ స్వాతంత్ర్యమే. మిగతా రెండు సామాన్య బహుళ ప్రయోజనాలకు అనుకూలంగా పూర్తి చేసుకోని కారణంగా ప్రస్తుతం ఉన్న రాజకీయ స్వాతంత్ర్యానికి కీడే జరుగుతోంది. ముఖ్యంగా ప్రపంచీకరణతో నయావలస సామ్రాజ్యవాదంతో ప్రమాదం ముంచుకొస్తోంది. దీని పట్ల ప్రజలు జాగ్రత్త పడి ఈ ప్రమాదాన్ని నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఈ వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రం నుండి బయటపడనంత వరకు ఆ వ్యవస్థకు సంబంధించిన విలువల మధ్యనే సమాజం బతుకుతూ, చస్తూ ఉంటుంది. ఇలాంటి సమాజంతో నైతిక విలువలు కొంతమంది వ్యక్తులు, వర్గాలకు మాత్రమే పరిమితమై ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిలో ఉన్నంత కాలం ప్రజాస్వామ్య విలువలు మేడిపండు చందంగానే ఉంటాయి. స్వాతంత్ర్యం సిద్ధించి అర్ధ శతాబ్ది పూర్తయినా పాలకులు ప్రజా సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు. ఓరా కమిటీ నిగ్గుతేల్చినట్లు రాజకీయ నేతలు, పోలీసులు, వ్యాపారులు, మాఫియా గ్యాంగుల మధ్య పెచ్చు మీరుతూ వచ్చిన అవినీతికర వ్యవస్థ నుండి సమాజం ఇంకా బయటపడలేదు.

ఈ సంచికలో...

టపా	... 2
టర్నింగ్‌పాయింట్	4
సలహాలు	... 5
ఇంటి సంగతులు	... 6
నేర్చుకుందాం..రా!	... 7
క్యాంపస్ చాట్	... 10
సినిమా కబుర్లు	... 11
బాలనేస్తాలు	... 12
అట్టమీది కథ	... 14
తెంగ్లీషు	... 20
ఓ ఊరి కథ	... 21

సీరియల్ 8
మాధవి



ఇంకా...



మనసా తెలుసా 3
ప్రేమ...లవ్...ప్యార్...కాదల్...

ఆకలి కడుపు నీతి
కథ ... 18

ఆరోగ్యం	... 17
పప్పెట్ ఇంటర్వ్యూ	... 19
అవీ... ఇవీ	22
విజ్ఞానవీచిక	... 23
కొత్త పుస్తకాలు	... 24

టపా

అద్భుతం

అట్టమీది కథ శీర్షికలో "అరచేతిలో టీవీ" మాకు బాగా నచ్చింది. మారుతున్న టెక్నాలజీ మానవుని జీవితావసరాలను మరింత పెంచుతోంది. ప్రస్తుతం ఇంటి వరకే పరిమితమైన టీవీ చేతిలోకి రావడమంటే అదో అద్భుతం. "స్నేహ"లో అన్ని అంశాలూ ఆకట్టుకుంటున్నాయి. ఆలోచింపచేసేలా ఉంటున్నాయి.

రాళ్లబండి రాజన్న, అదిలాబాద్

విజ్ఞానాన్నందించింది

ఈ వారం శీర్షిక "అరచేతిలో టీవీ" చాలా విజ్ఞానాన్నందించింది. సాంకేతిక రంగంలో సాధించిన విజయాలు ఈ సంచిక ద్వారా తెలుసుకున్నాం. ఇలాంటి విషయాలింకా ప్రచురించగలరు. పత్రికల్లో కవితలు ప్రచురించాలని కోరుతున్నాం. ఇంకా మంచి శీర్షికలు, గొప్ప వ్యక్తులను పరిచయం చేస్తారని ఆశిస్తున్నాం. **ఎల్. జీవన్, వరంగల్**

ఆకర్షణీయం

"స్నేహ"
ఆదివారం
అనుబంధం
ముచ్చటగా అందమైన
ముఖచిత్రంతో
వెలువడడం
మాకెంతగానో
నచ్చింది. అట్టమీదికథ
"అరచేతిలో టీవీ"
అందరికీ అర్థమయ్యేరీతిలో ఉంటూ ఎన్నో విషయాలు తెలుసుకునేవిధంగా ఉంది. "గొల్లుమన్న అల్లుడు" సీజనల్ కథ చక్కని ఇతివృత్తంతో నడిచింది. చక్కటి మలుపుతో కథ ముగియడం చాలా బాగుంది. అట్టవెనుక బాలలకథను ప్రచురించడం ఆదివారం అనుబంధానికే ఆకర్షణీయం.

కొప్పల కాశీవిశ్వేశ్వరరావు,విశాఖ

ఎన్నో విషయాలు

"స్నేహ"లో "అరచేతిలో టీవీ", "ఇంటి సంగతులు" మొదలైన అంశాలు ముఖచిత్రంలో చోటుచేసుకోవడం బాగుంది. ముఖ్యంగా "విజ్ఞానవీచిక" శీర్షిక ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోగలుగుతున్నాం.

సిరిపురపు రామకోటేశ్వరరావు, ఎనికేపాడు.

ఇంటిల్లిపాదినీ ...

అరచేతిలో వైకుంఠం చూపించడమేంటే ఇదేనేమో. అరచేతిలో టీవీ ఓ అద్భుత సృష్టి. "అట్టమీదకథ" చదివాక సాంకేతిక విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందిందో అర్థమౌతోంది. "ఇంటి సంగతులు" శీర్షిక బాగుంది. "స్నేహ" మా ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుంటోంది.

బి. రాజేశ్వర్, పొన్కల్

కథ

"గొల్లుమన్న అల్లుడు" అనే రచన ఎంతో సరదాగా, సందర్భానుసారంగా ఉంది. మీ కొత్త సంచికలో ఇలాంటి కథలెన్నో రావాలని మేమంతా కోరు కుంటున్నాం.

జె. శ్రావణి, డి. శివాణి, పాల్వంచ

మాకెంతో నచ్చింది

మేం ప్రజాశక్తి ఆదివారం అనుబంధం "స్నేహ" చదివే అమెరికా పాఠకులం. ఎంత బిజీగా ఉన్నా సమయాన్ని కేటాయించి రచనలన్నీ చదువుతాం. "హేట్సాఫ్ రవి" కథ మాకెంతో నచ్చింది.

పూర్ణ, చైతు, రవి, శివ, లక్ష్మణ్
బాల్టిమోర్, మేరీలాండ్ స్టేట్, అమెరికా

రచనలన్నీ...

"ఇంటిసంగతులు" శీర్షికలో భార్యాభర్తలు ఉద్యోగాలు చేసి అలసటతో ఇంటికొస్తే రంగుబల్బులు ఉత్సాహాన్నిస్తాయని రాశారు. వీటి వల్ల కొంత రిలీఫ్‌గానే ఉంటుంది. "క్యాంపస్ ఛాట్" శీర్షికలో "బీ బ్రేవ్ యార్"లో ప్రస్తుత సినిమాల్లోని సన్నివేశాల్లో చూపించే వింత పోకడల గురించి బాగా రాశారు. విద్యార్థి ప్రవర్తన బట్టి ఉపాధ్యాయుల ఆదరణ ఉంటుందని, అలాంటి చెడుసావాసాలకు గుడ్ బై చెప్పాలని బాగా రాశారు. కథ శీర్షికలో "అతనికి అవార్డు ఆమెకు..." సుశీలపట్ల పెద్దమనిషి ప్రవర్తించిన తీరు ఎంతో బాధగా అనిపించింది.

లలిత, కంచరాం, శ్రీకాకుళం

ఆసక్తికరం

విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే ఆదివారం అనుబంధాన్ని "స్నేహ" రూపంలో సర్వాంగ సుందరంగా ఉంది. "ఈ వారం అతిథి" శీర్షిక ద్వారా ప్రముఖుల గురించి తెలుసుకుంటున్నాం. "టర్నింగ్ పాయింట్" లో కొమురం భీం గారి గూర్చి ఆసక్తికరమైన విషయాలను తెలుసుకున్నాం. "ఇడియట్ బాక్స్" టీవీ ప్రభావం సమాజంపై ఎలా ఉందనే విషయం చాలా చక్కగా వివరించారు.

కొవ్వాడ అనంతరావు, విజయనగరం

ఆసక్తిదాయకం

"స్నేహ"మెంత మధురమో ప్రజాశక్తి ఆదివారం అనుబంధం చదివాక తెలిసింది. "స్నేహ" విజ్ఞాన, వినోదాలతో పాఠకనేస్తాలను ఆకట్టుకుంటోంది. రచనా వ్యాసంగంపై సాహితీ ప్రియులకు ఆసక్తి కలుగజేస్తోంది. "హ్యాపీ బర్త్‌డే"లో చిన్నారుల ఫోటోలు చాలా చక్కగా, మంచి పేపర్‌పై ముద్రిస్తున్నందుకు ధన్యవాదాలు. "బాలలకథ" బాగుంది.

మమతా రమణ,
జివి నరసింహులు, నిర్మల్, రంగారెడ్డి.

కొమురంభీం

బ్రిటీష్‌వారి తూటాకు గుండెను ఎదురొడ్డిన వీరగోండు యోధుడు "కొమరం భీం" కొదమ సింహంగా తయారై బ్రిటీష్ దొరల, నైజాం పాలకుల గుండెల్లో దడపుట్టించిన వైనాన్ని "టర్నింగ్ పాయింట్" చాలా ఆసక్తికరంగా వివరించింది. "సినిమా కబుర్లు" చదవగానే అలనాటి తీయటి జ్ఞాపకాలు సముద్రపు అలల్లా జ్ఞప్తికి వచ్చాయి. అటు విప్లవ యోధుడు, ఇటు వినోదపు అలలతో "స్నేహ" అనుబంధం మరింత స్నేహబంధాన్ని పెంచింది.

ధర్మరాజు, ధవళేశ్వరం

మనసా... తెలుసా?

యుక్త వయసు వచ్చినవారికి వళ్ళు జలదరింపచేసే పదం.... "ప్రేమ". టీనేజీ యువత ఎప్పుడూ ఈ పదం చుట్టూతా పరిభ్రమిస్తుంటారు. విజాతి వ్యక్తులపై ఆకర్షణలను పెంచుకుంటారు. ఈ ఆకర్షణను సైకాలజిస్టులు "క్రష్ భావాలు"గా వర్ణిస్తారు

హిప్నో కమలాకర్
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్
పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

"క్రష్ భావాలు" అంటే ఏమిటి ? ఎదుటి వ్యక్తిపై ఎనలేని ఆకర్షణను పెంచుకుంటూ సాగించే వ్యక్తిగత సంబంధాన్ని "క్రష్" అంటారు. ఆడపిల్లలైతే ఋతుస్రావం మొదలైన తొలిరోజులలోను, మగ పిల్లల విషయంలో మొదటిసారి స్ఖలనం అయిన తొలి రోజులలోను ఏర్పడతాయి. క్రష్ భావాలు ఒకవైపు అల్లుకుంటూ సాగే సంబంధంగా పరిగణించవచ్చు. ఇలా జరగటానికి కారణం టీనేజ్ పిల్లల్లో పెరిగిన హార్మోన్ల చర్య. చాలామంది శాస్త్రజ్ఞులు చెప్పినట్లుగా ప్రేమ, పూర్తిగా శారీరక ధర్మాల రీత్యా ఏర్పడే రసాయనిక చర్య ఫలితంగా ఏర్పడేది కాకపో వచ్చును. కాని తొలుత ఈ ఆలోచనల పునాది మాత్రం శరీరంలో స్రవించే హార్మోను స్రావాలే. వాటి రసాయనిక గుణాలే. టీనేజికి వచ్చిన పిల్లల్లో ఆండ్రోజెన్, ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లు వారిలో కామతృష్ణను పెంచుతాయి. ఇవి పిల్లల్లో లైంగిక భావాలను ప్రోది చేస్తాయి. ఎవరినో తాకాలని, ఎవరో తాకాలనో తపించేలాచేస్తాయి. ఈ తపన కారణంగా వారిలో అనేక ఆలోచనలు ముసురుకుంటాయి. ఈ ఆలోచనలకు ఒక మూలాధార బిందువు కోసం టీనేజి పిల్లలు వెదుకుతారు. తమకు అందుబాటులో గల వ్యక్తులలో ఎవరినో ఒకరిని ఎంచుకుని వారి చుట్టూ తమ ఆలోచనలను పరిభ్రమింపచేసు కుంటారు. ఆ వ్యక్తి గురించే ఎక్కువ సేపు ఆలోచించడం, ఆ వ్యక్తి ప్రాపకం కోసం ప్రాకులాడటం చేస్తుంటారు. అయితే ఎవరిగురించి ఆ భావాలను అల్లుకుంటున్నారో, వారి ఎదురుగా కూడా ఈ భావాలను వ్యక్తం చేయడానికి బిడియపడతారు. "...... ప్ప్ ఎంత ప్రయత్నించినా, ఐ లవ్ యూ అనలేకపోతున్నానురా" అని కామెంట్ చేసే ఒక టీనేజి కుర్రాడి విషయంలో జరిగేదిదే. నాలుక వెనక్కి లాగే భావాలు ఇవి. వీనినే కొందరు ఇన్‌ఫాట్యుయేషన్స్ అంటారు. "ఇది వట్టి వ్యామోహం అంతే" అని తేల్చిపారేస్తారు. వ్యామోహం అన్నపదం, సీరియస్‌గా తీసుకోనవసరం లేనిదిగా అన్పిస్తుంది. కానీ టీనేజి కుర్రాళ్ళకు మాత్రం ఈ భావాలు సీరియస్ అయినవే, అందుచేత ఈ భావాలను క్రష్ భావాలని నిర్వచనం చెప్పుకోవడమే తగునన్పిస్తుంది.

ఆలంబన ముఖ్యమన్పిస్తుంది : మనిషి తన జీవన విధానంలో, ఎప్పుడూ ఒక ఆలంబన కోసం వెదుక్కోవటానికి ప్రయత్నిస్తుంటాడు. ఆబ్‌సొల్యూట్‌గా (కైవల్య స్థితిలో) వుండటానికి మనిషి మొగ్గు చూపడు. ఈ ఆలంబన చుట్టూ ఆలోచనను పరిభ్రమింప చేసుకోవటానికి చేతకాకపోతే మనిషి శూన్యతను పొందుతాడు. ఆ శూన్యత భరింపశక్యం కానిది. మనుగడ ఇక సాధ్యం కాదనిపించేది. మనుషులు భౌతికంగాను పార భౌతికంగాను ఒంటరిగా జీవించలేరు. ఒంటరితనం, బాంధవ్యరహితమైన జీవనం- ఇవి మనిషి వంటికి పడవు. ప్రతిదానికీ ఏదో ఒక కారణం, హేతువు, ఆలంబన కన్పించాలి. టీనేజ్ పిల్లల్లో కూడా ఈ ఆలంబన కోసం పరితపించడం జరుగుతుంది. క్రష్ భావాలకు లోనౌతారు. దీనికి అందరికీ చిరపరిచితమైన "ప్రేమ" అనే పదాన్ని జోడిస్తారు. "నేనతనిని గాఢంగా ప్రేమిస్తున్నాను,'' ''అతను లేకపోతే చచ్చిపోతాను'', ''మా లేత ప్రేమని తుంచేయకండి", "రెండు హృదయాల సంగమాన్ని ఎవ్వరూ విడదీయలేరు'', "మరణించినా మేము కలిసే మరణిస్తాం", ".... అవును, నేను అతన్ని ప్రేమిస్తున్నాను...., ప్రేమిస్తున్నాను...., ప్రేమిస్తున్నాను...., ఏం తప్పా? నువు అడ్డొస్తే అతనితోనే లేచిపోతాను", "ఆ పేరే అస్తమానం తలచుకుంటున్నావంటే, నువ్వాపిల్లను ప్రేమిస్తున్నట్లే, ఏం భయంలేదు... ధైర్యంగా వెళ్ళు, మీ పెళ్ళి నేను దగ్గరుండి జరిపిస్తాను". ఇవన్నీ సినిమా డైలాగుల్లా వున్నాయేమిటి అనుకుంటున్నారా ? అవును మీరు వూహించింది కరెక్ట్ ఇవి సినిమా డైలాగులే. కానీ ప్రతి టీనేజి కుర్రాడి గుండెల్లోను నిత్యం ప్రతిధ్వనించే డైలాగులు ప్రేమ.... ప్రేమ.... ప్రేమ...



ప్రేమ...లవ్...ప్యార్...కాదల్...

యుక్త వయస్సు వచ్చినపుడు, పిల్లలు క్రమేపి తల్లిదండ్రులకు దూరమౌతారు. మానసికంగా వారిపై ఆధారపడటం మానుకుంటారు, వారిని అంటిపెట్టుకోవడం వారికి నచ్చని అంశంగా తయారవుతుంది. ఈ పరిస్థితులలో, మానసికంగా ఆధార పడటానికి వారికి మరొక కొత్త ఆబ్జెక్ట్ కావాలి. అదే సమయంలో హార్మోన్లు ప్రభావం చేత వారి శరీరం లోనూ, మెదడులోనూ కలిగే మార్పుల ఫలితంగా, లైంగిక భావాలు జనించి, అవి కామభావాలుగా తయారై, విజాతి పట్ల, ఆసక్తి పరిణమిస్తాయి. అట్లా మొదలవుతాయి ఈ క్రష్‌భావాలు..



వకుళాభరణం రామకృష్ణ

యుద్ధ గిడ్డంగిలో నిప్పరవ్వ పడి అగ్నిజ్వాలలు సర్వత్రా వ్యాపించినట్టుగా, ఒక సంఘటన చోటు చేసుకొంది. 1857లో బ్రిటీషు ప్రభుత్వం ఎన్‌ఫీల్డ్ రైఫిల్ అనే కొత్త ఆయుధాన్ని ప్రవేశపెట్టింది. రైఫిల్‌లో దట్టించాల్సిన తూటాలకు ఆవు, పంది కొవ్వుతో తొడుగు తయారు చేసింది. సైనికులు నోటితో దాన్ని తొలగించి, రైఫిల్‌లో దూర్చాల్సి ఉంటుంది.

ఆంగ్లేయులకు తొలి దెబ్బ ఎన్‌ఫీల్డ్ రైఫిల్

శతాబ్దాల దీర్ఘ చరిత్ర గల దేశం మనది. వైశాల్యంలోనూ, వైవిధ్యంలోనూ ఉపఖండం అన్నదందుకే. మొత్తం దేశాన్ని పాలించిన సామ్రాజ్యాలు, ప్రాచీన కాలం నుండి, ఆధునిక యుగందాకా చాలా కొద్ది మాత్రమే. మొట్ట మొదటిది మౌర్య సామ్రాజ్యం కాగా, ఆంగ్లేయులది చివరిది. వీరు దాదాపు రెండు వందల సంవత్సరాలు మనదేశాన్ని పరిపాలించారు. వారి పాలనకు అనువైన భౌతిక, బౌద్ధిక పునాదుల్ని క్రమేపీ ఏర్పాటు చేసుకొంటూవచ్చారు. ఆంగ్ల మేధావులు భావించినట్టుగా ఈ దేశం ఏనాడూ స్థానువులా, నిలవనీరులా లేదు. చలనం, గమనం, భారతీయ సమాజానికి పట్టుకొమ్మలు. ఆంగ్లేయుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజలు అనేక తిరుగుబాట్లు చేశారు. వీటిలో 1857లో చేసిన తిరుగుబాటు చాలా గొప్పది. ఇది సైనికులు, భారతీయ సిపాయిలు నిర్వహించిన ఘటన. ఇది సిపాయిల తిరుగుబాటా లేక మొదటి స్వాతంత్ర సంగ్రామమా అన్న చర్చ చరిత్రకారుల్లో విస్తారంగా సాగింది. ఈ రెండూ కాదని, అది ఒక బృహత్‌పోరాటమనీ, ఆంగ్లేయులను దేశాన్నుండి తరిమికొట్టే క్రమంలో చేసిన భారీ హింసాయుత పోరాటమనీ కొందరు అంచనావేశారు. ఆ చర్చ ప్రస్తుతానికి పక్కనపెట్టి ఈ తిరుగుబాటు ప్రారంభించడానికి దోహదం చేసిన ఘట్టాన్ని పరిశీలిద్దాం.

నయానా, భయానా, వంచనతో రాజ్యాక్రమణ సిద్ధాంతాలతో, బ్రిటిషు ప్రభుత్వం తన అధికారాన్ని సుస్థిరం చేసుకున్నప్పటికీ, సమాజంలో చాపకింద నీరులా వారి పట్ల వ్యతిరేకత, ద్వేషం అంతర్లీనంగా పెరుగుతూవచ్చింది. వలసపాలనలో ప్రజల ఆర్థిక స్థితిగతులు క్షీణించాయి. జీవన ప్రమాణాలు అడుగంటాయి. ఆంగ్లేయుల సాంఘిక విధానాలకు, సంస్కరణలకు వ్యతిరేకంగా, ప్రజల్ని కూడగట్టే ప్రయత్నాలారంభమయ్యాయి. నివురుగప్పిన నిప్పులా ఆంగ్ల వ్యతిరేకత 1857 నాటికి తారాస్థాయికి చేరుకొంది. అగ్నిపర్వతం బద్దలు కావడానికి సమయమాసన్నమైంది. అయితే పిల్లిమెడలో గంట కట్టేదెవరు ? తిరుగుబాటు ఎవరు, ఎలా ఆరంభిస్తారు. అత్యంత శక్తివంతమైన బ్రిటీష్ పరిపాలనను నిలవరించగల శక్తులేవి ?

సరిగ్గా ఆ సమయంలో, యుద్ధ గిడ్డంగిలో నిప్పురవ్వ పడి అగ్నిజ్వాలలు సర్వత్రా వ్యాపించినట్టుగా, ఒక సంఘటన చోటు చేసుకొంది. 1857లో బ్రిటీషు ప్రభుత్వం ఎన్‌ఫీల్డ్ రైఫిల్ అనే కొత్త ఆయుధాన్ని ప్రవేశపెట్టింది. రైఫిల్‌లో దట్టించాల్సిన తూటాలకు ఆవు, పంది కొవ్వుతో తొడుగు తయారు చేసింది. సైనికులు నోటితో దాన్ని తొలగించి, రైఫిల్‌లో దూర్చాల్సి ఉంటుంది. హిందువులకు ఆవు పవిత్రమైంది. దాని మాసం తినకూడదు. మహాపాపం. ముస్లిములకు పందిమాంసం నిషిద్ధం. ఈ రెండు మతాల భావాలను, విశ్వాసాలను ఈ చర్య పూర్తిగా భంగపరించింది. వారిని రెచ్చగొట్టింది. ఆంగ్లేయ ప్రభుత్వం క్రైస్తవ మతాన్నభిమానించి, దానికి ప్రోత్సాహాన్ని కల్పిస్తోందన్న విమర్శ ప్రజల్లో అప్పటికే వ్యాపించి ఉంది. దానికి ఈ తూటాల వ్యవహారం తోడైంది. కావాలనే, దేశంలోని ప్రబలమైన ఈ రెండు మతాలను అవమానించడానికే ఈ చర్య చేపట్టారని భావించిన భారతీయ సైనికులు ఒక్కసారిగా కోపోద్రిక్తులై తిరుగుబాటు ప్రారంభించారు. హిందువులు, ముస్లింలు కలిసి ఐక్యంగా పోరాడిన చారిత్రాత్మక ఘట్టమిది. ఢిల్లీకి 58 కిలో మీటర్ల దూరంలో ఉన్న మీరట్‌లో మే 10న 1857లో ఆరంభమైంది. కొద్ది రోజుల్లోనే ఉత్తర భారతమంతా దావానలంలో వ్యాపించి ఆంగ్లేయుల అధికారపునాదుల్ని కదిపేసింది.

ఆ తిరుగుబాటు, ఆధునిక భారతదేశ చరిత్ర గమనాన్ని కొత్త మలుపు తిప్పింది. ఈ పంది కొవ్వు, ఆవు కొవ్వు తూటాలే.... తెల్ల దొరల అధికారపు కొవ్వు కరగదీసాయి. ❑



డబ్బా... పరువా?!

నేను ఒక ప్రభుత్వ ఉద్యోగిని. చిట్ ఫండ్ కంపెనీలో ఫైనాన్స్ క్రింద మరో 25,000రూ॥ తీసుకున్నాను. ఆర్థిక ఇబ్బందుల వలన కట్టక పోవుటవలన కోర్టు ద్వారా సూట్ వంపారు. నేను ఓ లాయర్ ద్వారా ఇన్‌స్టాల్‌మెంట్స్‌కు అప్పీల్ చేసుకున్నాను. ఒక్కోదానికి గాను రూ.1000/- చొప్పున ఇన్‌స్టాల్ ఇచ్చారు. (ఈ మూడు వేరు వేరు కేసులుగా, వేరు వేరు తేదీలలో ఇన్‌స్టాల్‌మెంట్స్ అయినవి. మూడు ఒకే చిట్ ఫండ్ కంపెనీవి) నా జీతం మొత్తం 5000/- ఉంటుంది. ఇందులో బ్యాంక్ లోన్1600/- ఇన్‌స్టాల్‌మెంట్ ఉంది. పోగా చేతికి 3500రూ॥ వస్తున్నవి. ఈ పరిస్థితులలో నేను నెలనెల 3000/- ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టలేకపోతున్నాను. ఇప్పటికి 3 నెలలుగా ఇన్‌స్టాల్‌మెంట్స్ డ్యూ ఉన్నాయి. చిట్‌ఫండ్ వాళ్ళు అటాచ్‌మెంట్ పంపిస్తామని అంటున్నారు. అదే జరిగితే నా పరువు పోతుంది. నేను చేరిన చిట్టీలు పూర్తికాలేదు. ఇంకా నడుస్తునే వున్నాయి. ఇన్‌స్టాల్‌మెంట్స్ నెలకు 1000/- లేక 1500/- లకు మార్చుకునే అవకాశం వుందా? మూడింటికి కలిపి నాకు సరైన మార్గం చూపగలరు. నాకు వేరే ఆస్తులు, ఆదాయం లేదు. నా వయస్సు 31సం॥లు. ఇంకో విషయం ఏమిటంటే మరో చిట్‌ఫండ్ కంపెనీలో 20,000కు సూట్ ఫైల్ చేశారు. దానికి రూ.1000/- కట్టవలసి వున్నది. నాకు సరైన సలహా ఇవ్వగలరు.

రాజేష్, హైదరాబాద్ .

కొత్త పెన్షన్ స్కీం వర్తించదా ?

01.09.2004 నుండి రాష్ట్రప్రభుత్వ సర్వీసులో చేరు కొత్త ఉద్యోగులకు కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుందని 22.09.04 న రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ. విడుదల చేసింది. డి.ఎస్.సి. 2003 అభ్యర్థులకు ఈ పెన్షన్ స్కీమ్ వర్తింపచేయడం న్యాయసమ్మతమేనా?

డి.ఎస్.సి. 2003 వాళ్ళకు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తీర్పుతో 17.02.2005 నుండి ప్రారంభంకావల్సిన కౌన్సిలింగ్ వాయిదా పడింది. కోర్టు కేసుల వల్ల అపాయింట్‌మెంట్ ఆలస్యం అవుతుందని ముఖ్యమంత్రి పలుమార్లు అంగీకరించారు. నోటిఫికేషన్ ఇష్యూ, వ్రాత పరీక్ష, ఫలితాల ప్రకటన సమయంలో లేని ఈ కొత్త పెన్షనపథకం డి.ఎస్.సి. 2003 అభ్యర్థులకు వర్తింపజేయడం న్యాయమేనా? ఫలితాలను ప్రకటించిన 3 నెలల 11 రోజులకు ఈ పెన్షన్ పథకానికి సంబంధించిన జీ.ఓ. వెలువడింది. ఈ సమయం అపాయింట్‌మెంట్‌కి సరిపోతుంది కదా? ఇది స్టేట్‌వైడ్ ప్రాబ్లమ్. ఈ ఆలస్యానికి స్టేట్ గవర్నమెంటు బాధ్యత వహించి మాకు పాత పెన్షన్ స్కీమ్ వర్తింపజేయడం న్యాయం కాదా?

ఒక పాఠకుడు, మహబూబ్‌నగర్.

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

మీరు అన్నీ తెలిసిన ప్రభుత్వ ఉద్యోగి అయిఉండి ఇన్ని అప్పులు చేయడం ఏమిటి? మీరు పరువుకోసం ప్రాకులాడేవారైతే ఇలా అప్పులు చేయరుగదా. ఉన్నంతలోనే సర్దుకునేవారు. దొరికినచోటల్లా అప్పులు చేసి ఉండేవారు కాదు.

మీమీద ఉన్న కేసులన్న బహుశ ఒకే కోర్టులో ఉండి ఉంటే అవన్ని కలిపి ఒకేసారి ట్రయల్ చేయమని, మీరు గతంలోని ఒప్పందం ప్రకారం చెల్లించలేనని చెప్పండి. అది విని న్యాయమూర్తిగారు ఇన్‌స్టాల్‌మెంట్స్ తగ్గిస్తారు. అలా కానట్లయితే ట్రయల్ అయ్యాక డిక్రీ అయ్యి మీ సాలరీ అటాచ్‌మెంట్‌కు వస్తే 2/3 అటాచ్‌మెంట్ అవుతుంది. డబ్బులు కావాలంటే పరువు పోతుంది. పరువుకాపాడుకోవాలంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

కొత్త పెన్షన్ స్కీం సెప్టెంబర్ 2004 నుండి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులోకి వచ్చిన కొత్త ఉద్యోగులకు అన్వయిస్తుంది. మీకింత వరకు రాష్ట్ర సర్వీసులో ఉద్యోగం రాలేదు. ఉద్యోగంలో చేరిన తదనంతరం ఈ స్కీము మీకు వర్తిస్తుంది. సెలక్షన్ డేట్ కాని, ఇతర డేట్లతో కాని సంబంధం లేదు. ఉద్యోగంలో చేరిన తేదీ నుండీ మీకు ఇది అప్లై అవుతుంది. నిబంధన ప్రకారం పాత పెన్షన్ స్కీం మీకు వర్తించదు. అసలు ఈ స్కీం మొత్తంగానే న్యాయం కాదని ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

ఇంటర్వ్యూ

ఒక ఇంటర్వ్యూకు ఒక ముగ్గురు హాజరయ్యారు. వారిలో మొదట గణితశాస్త్ర పట్టభద్రుడిని రెండు రెళ్లు కలిపితే ఎంత అని అడిగారు.
ఓస్ ఇంతేనా నాలుగు అన్నాడు.
కరెక్టేనా అని రెట్టించారు.
అవును ముమ్మాటికీ నాలుగే అన్నాడు.
తరువాత ఎంబియే పట్టభద్రుడిని పిలిచారు.
అదే ప్రశ్న అడిగారు.
సగటున నాలుగు దానికి పదిశాతం తక్కువ ఉండొచ్చు ఎక్కువ ఉండొచ్చు. కాని మొత్తం మీద నాలుగు అని ఎంబియే నుండి సమాధానం వచ్చింది.
తరువాత మూడవ వ్యక్తి అర్థశాస్త్ర పట్టభద్రుడు అతనిని కూడా అదే ప్రశ్న అడిగారు.
అంతే వెంటనే ఆ పట్టభద్రుడు కుర్చీ లోంచి లేచాడు. తలుపు మూసి తాళం వేశాడు. కిటీకీలను పూర్తిగా మూసివేశాడు. ఇంటర్వ్యూ చేసే వారి పక్కన వెళ్లి కూర్చున్నాడు. రెండు రెళ్లను సమానం చేయుటం ద్వారా మీరేం కోరుకుంటున్నారు అని ప్రశ్నించాడు.

ఇంటి సంగతులు

మనమే చేసుకోవచ్చు

హేమలత

ఫ్లవర్ వాజ్‌లను వెదురు, టేకు దబ్బలతో, వివిధ ఆకృతులలో తయారుచేయొచ్చు. ఇవి మామూలు వాటికంటే చాలా ఆకర్శణీయంగానూ, హుందాగానూ కనిపిస్తాయి.

"మా ఇంట్లో ఉన్న దానికన్నా ఇది చాలా బాగుందే' అంది రమ.

' నిజంగానా, ఏదో కాలక్షేపానికి ఇంట్లో పనికిరాని వస్తువులతో చేసింది ఇది మా వారు ఒకటే వంకలు పెడుతున్నారు... నిజంగా బాగుందా' అంది పద్మాక్షి.

'నిజం పద్మా చాలా బాగుంది. మార్కెట్లో రోజుకో కొత్తరకం వస్తుంటే నిన్న కొన్నవి నేటికి పాతపడుతున్నాయి. పాడు ఫ్లవర్ వాజ్‌లు. ఎంతడబ్బు తగలేశాను వీటికి. ఇంట్లోనే... అదీ పనికిరాని వస్తువులతో అంత అందంగా చేసుకోవచ్చని ముందే తెలిస్తే డబ్బులన్నా ఆదా అయ్యేవి ఎలా తయారు చేశావో నాకూ చెప్పవా ' అంది రమ ఎంతో నిజాయితీగా.

రమలాంటి వారెందరో ఉండబట్టే మార్కెట్లు నిండుగా ఉంటున్నాయి. పద్మలాంటి మధ్యతరగతి గృహిణులు వాడేసిన ఫెర్‌ఫ్యూమ్, షాంపూ, కొబ్బరినూనె సీసాలు... కోక్ డబ్బాలను అందంగా మలుచుకొని ఉన్నదానిలో అందంగా సర్దుకొని తమ కోరిక తీర్చుకుంటున్నారు. ఏంటి మీరూ ఆలోచిస్తున్నారా? అర్థమైంది. పనికిరాని వాటిని ఫ్లవర్ వాజ్‌లా అందంగా ఎలా మలచడం అనేగా? ఇక్కడే మీ నైపుణ్యానికి కొంచెం సృజనాత్మకతను జోడించాలి మరి.

ఫెర్‌ఫ్యూమ్ బాటిల్సయితే లేబుల్ తీసేస్తే సరి. ఇవి రకరకాల ఆకృతుల్లో చూడగానే ఆకట్టుకుంటాయి. అందుకే వీటికెలాంటి మెరుగులూ దిద్దక్కర్లేదు. అయితే చిన్న చిట్కా ఫెర్‌ఫ్యూమ్స్ కొనేటప్పుడే చూడడానికి ఆకర్షించే, కళ్లు జిగేల్మనిపించేవి కొంటే సరిపోతుంది.

వీటికి తప్పదు...

వీటికి లేబుల్స్ తీసేసినా దాని రంగు, ఆకృతులని బట్టి సులభంగానే అందరూ గుర్తుపడతారు. అందుకే వీటికి మెరుగులు దిద్దడం తప్పనిసరి. అంటే వీటి రూపాన్ని పూర్తిగా మార్చేయాలన్న మాట! మెరుపు కాగితాలను, రంగుల కాగితాలను రకరకాల డిజైన్లలో కత్తిరించుకుని వాటిపై అతికించాలి. అద్దాలు, రంగురంగుల పూసలు ఫెవీక్విక్‌తో అతికించితే చూపరులను మరింత ఆకర్షిస్తాయి. ఫ్లవర్ వాజ్‌లను వెదురు, టేకు దబ్బలతో, వివిధ ఆకృతులలో తయారుచేయొచ్చు. ఇవి మామూలు వాటికంటే చాలా ఆకర్శణీయంగానూ, హుందాగానూ కనిపిస్తాయి.

ఇక పూలెలా అమర్చాలి, వాటిని తాజాగా ఎలా ఉంచాలనేనా...అయితే ఈ చిట్కాలు పాటించండి మరి.

ఫ్లవర్ వాజ్ పొడవును దృష్టిలో ఉంచుకొని పూల కాడలలో కొన్నింటిని పొట్టిగానూ, మరికొన్నింటిని పొడవుగానూ కత్తిరించుకోండి. ఆ పూలనలాగే ఫ్లవర్ వాజ్‌లో అమర్చడమే!

మీ స్వహస్తాలతో తయారు చేస్తున్నారన్న ఆనందంలో...వాజ్‌ను శుభ్రంగా తుడవాలన్న సంగతే మర్చిపోయినట్టున్నారు కదూ! ఆ... ఇప్పుడు కత్తిరించి ఉంచుకున్న పూలు, ఆకులు ఫ్లవర్ వాజ్‌లో అందంగా అమర్చండి.

ఫ్లవర్ వాజ్ పారదర్శకంగా ఉన్నట్లయితే... దానిలోపల పూసలు, చెమ్కీలు వేయండి. చాలా అందంగా ఉంటుంది.

పూలు త్వరగా వాడుతున్నాయా? ఫ్లవర్ వాజ్ ఎండతగిలే చోట ఉంచారేమో ఒకసారి గమనించండి. దానిలోని నీరు ప్రతిరోజూ మార్చండి. అలాగే నీటిలో బొగ్గుముక్క ఉండేట్టు చూడండి. సోడా బై కార్బ్, యాస్ప్రిన్ లలో ఏ ఒక్క టాబ్లెట్ వాజ్‌లో వేసినా ఫలితం ఉంటుంది. పై చిట్కాలు పాటిస్తే పూలెక్కువ కాలం తాజాగానే ఉంటాయి.

వాడిపోయినా అందంగానే కనిపించే పూలూ ఉన్నాయండోయ్. వీటినే "డ్రై ఫ్లవర్స్" అంటారు. పూల అందం మరింత ఇనుమడించేది వాజ్‌ను రోజూ శుభ్రంగా ఉంచినప్పుడే. ❑

నేర్చుకుందాం...రా!

'ప్యాచ్ వర్క్ చేద్దాంరండి !

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ

✆ : 040-55889954

హాయ్ వచ్చేశామండి. మళ్ళీ ఫ్యాబ్రిక్ పెయింటింగ్ "నేర్చుకుందాంరా!" లోకి అడుగు పెట్టేశామండి. మరి ఈ వారం ఏమి చెబుతారు ? అని కదా అడుగుతున్నారు. ఆగండి, ఆగండి తినబోతూ రుచి అడగటం ఎందుకు ? అదేనండి... ప్యాచ్ వర్క్ గురించి. అదేమిటి ఫ్యాబ్రిక్ పెయింటింగ్ అంటూ ప్యాచ్ వర్క్ గురించి చెబుతున్నారు. అనుకుంటున్నారా ! మీరనుకునేది క్లాత్‌ని మనకు వచ్చిన డిజైన్‌తో కట్‌చేసి చీరకు కుట్టడం. కానీ నేను చెప్పే ప్యాచ్ వర్క్‌లో స్టిచ్చింగ్‌తో పని లేదండి. అదేమిటో చూసేద్దామా ? దీనికి ముదురురంగు చీర అయితే లేత రంగు లేదా రంగు చీర అయితే ముదురు రంగును ప్యాచ్ వర్క్‌గా ఉపయోగించాలి.

కావాలసినవి ఏమిటో చూద్దాం.

(1) తెలుపురంగు చీర

(2) నలుపు రంగు మరియు గోల్డ్ కలర్

(3) పెన్సిల్ మరియు స్కేలు

(4) సెలో టేపు

(5) ఫ్లాట్ బ్రష్ చేసే విధానం

వ ఋ ం ద ం గా

తెలుపు రంగు చీర మీద చతురస్రాకారంలో లేదా దీర్ఘ చతురస్రాకారంలో లేదా ముక్కోణాకృతిలో వీటిలో ఏదో ఒక రకాన్ని స్కేలు సహాయంతో పెన్సిల్ గీతలు గీసుకోవాలి.



తర్వాత క్లాత్ ముడతలు లేకుండా, కార్నర్‌లో గ్యాప్ లేకుండా నీట్‌గా సెలోటేప్‌ను అంటించాలి. తర్వాత నలుపురంగును ఫ్లాట్ బ్రష్‌తో ఆ గడిలో లోపల అప్లయి చేయాలి.



ఇలా

కొద్దిసేపటితర్వాత... అదేనండి నలుపురంగు బాగా ఆరిపోయిన తర్వాత సెలోటేప్‌ను తొలగించాలి. ఆ తర్వాత గోల్డ్ కలర్‌తో మనకు నచ్చిన డిజైన్ వేసుకోవాలి.



ప్యాచ్ వర్క్ చేసిన ఈ చీరను చూడండి అబ్బ ఎంత బాగుందో కదా ! మరి మీరూ మొదలు పెడతారు కదా !

పందెం

ఒక వ్యక్తి ఒక పల్లెటూరు రోడ్డెంట నడుస్తున్నాడు. అతనికెదురుగా ఒక పెద్ద గొర్రెల మంద వస్తోంది. గొర్రెల కాపరిని ఆపి అతను నీతో ఒక పందెం కాస్తానన్నాడు. కాపరి కాస్త చదువుకున్నాడు. ఉద్యోగం రాక గొర్రెలను కాస్తున్నాడు. అందుకే ముక్కూ మొహం తెలియని వారితో పందెం ఎందుకని వద్దులే సార్ అన్నాడు. అయినా ఆ వ్యక్తి వదల కుండా నీ మందలో ఎన్ని ఉన్నాయో సరైన సంఖ్య నేను చెప్పలేకపోతే నీకు వెయ్యి రూపాయలిస్తా, లేదంటే నువ్వు వాటిలో ఒకదాన్ని నాకు ఇవ్వాలి అన్నాడు. కాపరికి ఆశపుట్టింది. సరే అన్నాడు. మందలో వెయ్యి జీవాలున్నాయన్నాయని ఆ వ్యక్తి చెప్పాడు. కాపరికి ఆశ్చర్యం వేసింది. అంతసరిగా ఎలా చెప్పగలిగాడా అనుకొని చేసేదేమీ లేక సరే ఒక జీవాన్ని తీసుకు వెళ్లండని అన్నాడు విచారం కనపడకుండా. ఆ వ్యక్తి ఒక దాన్ని తీసుకొని బయలుదేరాడు. కాపరి సార్ ఆగండని కేకపెట్టాడు. మీరు ఒక ప్రశ్న విసిరారు. అలాగే నాకూ ఒక అవకాశం ఇవ్వండి. మీరెవరో నేను చెబుతాను. నేను గెలిస్తే నాకు మీరు రెట్టింపు ఇవ్వాలి. లేదా ఇవ్వకపోయినా ఫరవాలేదు. మీ ఇష్టం అన్నాడు. ఇదేదో బాగుంది గెలిచినా ఓడిపోయినా పోయేదేమీ లేదు కదా అనుకొని ఆవ్యక్తి సరే అన్నాడు. మీరు యూనివర్సిటీలో అర్ధశాస్త్ర ప్రొఫెసర్ అని కాపరి చెప్పాడు. అప్పుడు రెట్టింపు ఆశ్చర్యపోవటం ఆ వ్యక్తి వంతైంది. నువ్వంత సరిగ్గా ఎలా చెప్పగలిగావ్ అన్నాడు. చెబుతాసార్ ముందు నా గొర్రెను దించి అక్కడ పెట్టండి అన్నాడు.

- ఎం.కె.ఆర్, హైదరాబాద్

సీరియల్

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటిగుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న

(5వ భాగం)

గతవారం కథలో...

తన కూతురు మాధవిని దానంగా తీసుకుని ఏ రాజుకన్నా సమర్పించి కన్యాశుల్కంగా గుర్రాలను పొందమన్నాడు యయాతి మహారాజు. కోపిష్టి యయాతికి భయపడి ఎవరూ మాధవిని దానమివ్వడమేమిటని అడగలేదు. అవ్వ, చారునేత్రలతో గుండెలవిసేలా ఏడ్చి, చేసేదిలేక బయలుదేరడానికి మాధవి సిద్ధమవ్వక తప్పలేదు.

మాధవి

"నేను రాజకుటుంబంలో కాక ఎవరైనా పేదవాళ్ల ఇంట్లో పుట్టినా బాగుండేది. ఏమ్మా, కాదా?" అంది మాధవి పెంపుడుతల్లి నుద్దేసించి.

"ఎక్కడుండే కష్టాలు అక్కడుంటాయమ్మా"

"ఇంత ఘోరంగానా అమ్మా? ఏ తండ్రైనా సొంతకూతుర్ని ఇలా దానమిస్తారా? ఇంత నిర్దయ ఎక్కడైనా వుంటుందా?" అంటూ ఏడ్చింది మాధవి.

పెంపుడుతల్లి, చారునేత్రలక్కూడా దుఃఖం ఆగలేదు.

"ఎందుకమ్మా, ఆయనగారికి నేనంటే అంత కోపం?! నేను పుట్టగానే అమ్మ చనిపోయిన మాట నిజమే. కానీ అందుక్కారణం నేను కాదుగా. అయినా అమ్మ లేకపోవడంవల్ల ఆ అవ్యాజమైన అనురాగం పొందలేకపోయింది నేను. ఆయనకేం, మరో పెళ్ళి చేసుకుని సుఖంగానే వున్నారు కదా" అంది వెక్కుతూ.

ఆ మాట మరెవరైనా విని రాజుకు చేరవేస్తే పరిణామం భయంకరంగా వుంటుంది కనుక భీతిగా చూసిందిగానీ ఆ మాట అక్షరసత్యమని ఆవిడకీ తెలుసు.

"అమ్మా, నువ్వేగనుక ప్రేమగా పెంచకపోతే నేనేమైపోయేదాన్నో.. అన్నపానీయాలు ఆకలిదప్పులు తీరుస్తాయి కానీ ప్రేమ, ఆదరణ లేకపోతే జీవితంలో శూన్యం తప్ప ఇంకేం వుండదమ్మా" మళ్ళీ తానే అంది మాధవి.

"ఇందులో నా గొప్పతనం ఏముందిలే మాధవీ... రాజుగారు నిన్ను పెంచడంకోసమే నన్ను నియమించారు. నేను కాకపోతే ఆ పని మరొకరు చేసేవారు"

"అలా అనకమ్మా, ఏదో మొక్కుబడి వ్యవహారంలా నీ పని నువ్వు చేసినట్లయితే మనిద్దరిమధ్యా ఇంత అనుబంధం ఏర్పడేదికాదు. అమ్మని నీలో చూసుకోగల్గుతున్నానంటే అది నీ గొప్పతనమే"

"కానీ ఏం లాభం, నేనిప్పుడు ఏం చేయగల్గాను? మీ అమ్మే బ్రతికుంటే నీకిలాంటి కష్టమొచ్చేదా? వచ్చినా కచ్చితంగా ఎదిరించేది"

"ఇందులో నువ్వు చేయగల్గిందేమీ లేదు కదమ్మా"

చారునేత్ర కళ్లు చింతనిప్పుల్లా వున్నాయి. "ఇంత ఘోరం నేనెక్కడా వినలేదు. ఎంతో వైభవంగా నీ పెళ్లి జరుగుతుందనుకున్నాం.. అసలిలా ఎందుకు చేసినట్లు?"

"ఖజానాలు ఖాళీ చేసుకోవడమెందుకని దేవయాని చెవిలో ఇల్లు కట్టుకుని పోరివుంటుంది" కోపంగా అంది అవ్వ.

"అంతేకాదమ్మా, నా నీడ కూడా ఆయనగారు సహించలేరు కదా.. మరో రాజుతో పెళ్లి జరిపితే ఎపుడైనా రాకపోకలుంటాయి, ఈ

గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

మునికిచ్చేస్తే ఇక జన్మలో నా ముఖం చూడక్కర్లేదనుకుని వుండాలి" అంది మాధవి.

'మనసు ఎంత వికలమైతే అలా మాట్లాడిందో' అనుకుని "వద్దమ్మా మాధవీ, నువ్విలా బాధపడితే నేను తట్టుకోలేను. ఏదెలా జరిగినా నువ్వు నిబ్బరంగా వుండు. ప్రతిదానికీ కార్యకారణ సంబంధాలుంటాయి. ఇదిలా ఎందుకు జరిగిందో చూద్దాం..." అంది అవ్వ.

మాధవిలో సంఘర్షణ ఎక్కువవ్వడంతో తలపోటు వచ్చింది.

అవ్వ పట్టుబట్టి భోజనం వడ్డించింది కానీ మాధవికి ఒక్కముద్ద కూడా గొంతు దిగలేదు. ఆమెకే కాదు అవ్వ, చారునేత్రల పరిస్థితి కూడా అలాగేవుంది. కాసేపు పదార్థాలను కెలికి ఏదో తిన్నామనిపించి తక్కినదంతా వదిలేసి చేతులు కడుక్కున్నారు.

తర్వాత తలనొప్పి ఎక్కువవడంతో మాధవి శయనమందిరంవైపు దారితీసింది.

విశాలమైన ఆ గదిలో పట్టుపరుపులు పరచిన మంచాలున్నాయి. పెద్ద కిటికీల్లోంచి వచ్చటి చెట్లు కనిపిస్తున్నాయి. మాధవిని దానమిచ్చిన వార్త విని వాతావరణం కూడా స్తంభించినట్లుంది, ఆకయినా కదలడంలేదు.

అవ్వ సొంఠి అరగదీసి మాధవి కణతలకు లేపనంరాసి, వింజామరతో నెమ్మదిగా విసరసాగింది.

ముగ్గురి మనసుల్లోనూ విషాదం గూడుకట్టుకుని వుంది. మాధవికి ఇంత సంక్లిష్ట పరిస్థితి ఎందుకొచ్చిందని అవ్వ, చారునేత్ర మథనపడుతుంటే, తన భవిష్యత్తు ఏం కానుందో బోధపడక మాధవికి అగమ్యగోచరంగా వుంది.

ఈలోపు చారునేత్ర నేస్తం వచ్చి 'గాలవుడు తన గురుదక్షిణ సమర్పించుకోవడం కోసం గుర్రాలడిగితే అందుకు మారుగా మాధవిని దానమిచ్చాడని, అందుకు మహారాజుకి రవ్వంత పశ్చాత్తాపం కూడా లేదని, ఇక దేవయాని ముఖంలో సంతోషం చిందులువేస్తోందని' చెప్పింది. ముగ్గురూ నిర్లిప్తంగా చూశారు.

ఆ రాత్రి ముగ్గురికీ నిద్రలేదు. స్వరం తగ్గించి మాట్లాడుకున్నారు.

తెల్లారింది. ఒకటికి రెండుసార్లు పరిచారికలొచ్చి ప్రయాణానికి సిద్ధంగా వుండమని హెచ్చరించారు.

అవ్వ ఎంత వద్దన్నా వినకుండా నారవస్త్రాలతోబాటు కొన్ని నిలవుండే ఆహారపదార్థాలను మూటగట్టి మాధవి చేతిలోపెట్టి "అమ్మా, మాధవీ, ఇవాల్టితో మనం విడిపోతున్నాం. మళ్ళీ తిరిగి కలుసుకుంటామో లేదోనని బెంగగా వుంది. నా చేత్తో చివరగా ఇస్తున్నవి కాదంటావా?" అంది దుఃఖంతో గొంతు పూడుకుపోగా.

ఆ మాటతో గుండె పగిలినట్లే అయింది మాధవికి. బావురుమంటూ కావిలించుకుని "అమ్మా, రాజకుమారినన్న మాటేగానీ, ఏనాడూ ఏ అదృష్టానికీ నోచుకోలేదు. ఈ లోకంలో నాకున్నది ఇద్దరే ఆత్మీయులు.. మీ ఇద్దరికీ కూడా దూరమౌతున్నాను" అంది మాధవి.

చారునేత్ర కళ్ళు ధారాళంగా వర్షిస్తుండగా "ఏడవకు మాధవీ, నిన్ను చూస్తే బలిపశువును చూసినట్లుంది. నీకు ఏమీ సహాయం చేయలేకపోతున్నందుకు నామీద నాకే కోపమొస్తోంది" అంది.

చారునేత్ర నేస్తం వచ్చి 'గాలవుడు తన గురుదక్షిణ సమర్పించుకోవడం కోసం గుర్రాలడిగితే అందుకు మారుగా మాధవిని దానమిచ్చాడని, అందుకు మహారాజుకి రవ్వంత పశ్చాత్తాపం కూడా లేదని, ఇక దేవయాని ముఖంలో సంతోషం చిందులువేస్తోందని' చెప్పింది.

దాసి వచ్చి "రాకుమారీ, పల్లకీ సిద్ధంగా వుందమ్మా" అంది.

"హు.. పల్లకీ ఎంతవరకు వస్తుంది? ఊరి చివరివరకేగా.. అక్కర్లేదు. ఇవాల్టితో నేను రాకుమారినని మర్చిపోతాను, కాలినడకనే వెళ్తాను" అంది మాధవి.

"కానీ, అమ్మా.. ముళ్ళూరాళ్ళూ వుంటాయి.." బాధగా అంది దాసి.

"జీవితమే లోయలో పడిపోయింది.." అని మరోసారి ముగ్గురివంకా చూసి వీడ్కోలు తీసుకుని గాలవమునిని అనుసరించింది.

తండ్రిగానీ దేవయాని గానీ సాగనంపడానికైనా రానందుకు ఆమె మనసు ఛిద్రమైంది. ఇటువంటి తండ్రి మరెవ్వరికీ వుండకూడదని పదేపదే అనుకుంది.

నరసంచారంలేని దొంకమార్గంలో గాలవుడు చకచకా నడుస్తుంటే మాధవికి ఆ వేగాన్ని అందుకోవడం కష్టసాధ్యంగా వుంది. అతడు కొద్దిదూరం నడిచి ఆగుతూ "క్షమించు", "నడవలేకపోతున్నావా?" అని ఆమెని కలుపుకుంటూ ఒక గంటలో యమునానది చేరుకున్నాడు.

పడవ దగ్గర దాన్ని నడిపే వ్యక్తి తప్ప వేరెవరూ లేరు. అతడు గాలవుణ్ణి చూడగానే ఆశ్చర్యపోయాడు. 'అష్టావక్రుడిలా వున్న ఈ అర్భకుడికి ఇంత గొప్ప అందగత్తె ఎలా దొరికిందబ్బా?' అనుకుని నవ్వుతూ, "ఏం స్వామీ, నిన్న ఒంటరిగా వచ్చి ఇవాళ జంటగా వెళ్తున్నావే" అన్నాడు.

గాలవుడు అతనివంక చూసి బదులివ్వకుండా వూరుకున్నాడు. ఆ చూపులో 'అధిక ప్రసంగం చేయకు' అన్న భావన ద్యోతకమై 'అమ్మో ఎంత తీవ్రంగా చూస్తున్నాడురా బాబూ... అసలే మునిపుంగవుడు.. ఏ శాపమో పెట్టాడంటే ఆనక చావాలి. ఇతడు జంటగా వుంటేనేం, ఏట్లో దూకితేనేం' అనుకుని మౌనంగా వుండిపోయాడు.

ఇద్దరూ పడవెక్కగానే అతడు ఎంతో నైపుణ్యంగా సుడిగుండాలను తప్పించుకుంటూ పడవ నడుపుతున్నాడు.

"నామీద కోపంగా వుంది కదూ, అంతఃపురంలో సుఖంగా వున్న నిన్ను కష్టపెడుతున్నానా?" అన్నాడు గాలవుడు.

"ఇలా అడిగి ఉపయోగమేముంది?" అంది మాధవి.

"నువ్వు నిజానికి ఓ పుణ్యకార్యానికి ఉపయోగపడ్తున్నావు తెలుసా? ఇందువల్ల నీకు పరలోకంలో సద్గతి లభిస్తుంది"

"చనిపోయాక సంగతి సరే, బ్రతికుండగా మాటేమిటో?!" వ్యంగ్యంగా అడిగింది మాధవి.

ఇంకా వుంది.

సుకుమార సౌందర్యరాశి మాధవి రాళ్ళూ ముళ్ళూ క్రూరమృగాలున్న అడవుల్లో గాలవుడెమ్మట ఎలా వెళ్ళగలిగింది?

తను పెరిగిన రాజభవనపు సౌకర్యాలు, చెలికత్తె చారునేత్ర, పెంచిన అవ్వ గుర్తుకు వస్తే ఎలా విలవిలలాడింది?

ఆమె సౌందర్యానికి గాలవుడే చలించి ఏదన్నా చేస్తే... ఆ అడవిలో దిక్కెవరు...

(రాబోయే సంచికలో...)

సుబ్బారావు : ఆ కుర్రాడు ఏడాది క్రితం మిమ్మల్ని ఖడ్గమృగం అని అంటే ఈ రోజు మీరు తిట్లకు తగులుకున్నారేంటి సార్ !

అప్పారావు : ఖర్మ... నేను నిన్ననే 'జూపార్కు'లో దాన్ని చూసానోయ్

క్యాంపస్ ఛాట్

"ఆ అబ్బాయడిగితే...!"

కె శివలీల

ఆ సమయంలో అకస్మాత్తుగా వీచిన పెద్దగాలికి నా గొడుగు ఎగిరిపోయిందన్న విషయంగానీ, నేను తడిచిపోతున్నానన్న సంగతీగానీ నాకు గుర్తు రాలేదు. అని తన అనుభవాన్ని హుషారుగా గుర్తు చేసుకుందొ అమ్మాయి.

అందరూ ప్రొఫెసర్‌నే దీక్షగా చూస్తున్నారు. ఆయన పాఠం చెబుతుంటే... యధాలాపంగా తలాడిస్తున్నారు. బోర్డు వేపు తిరిగినప్పుడు మాత్రం... చటుక్కున కిటికీ వైపో, గుమ్మం వైపో ఆసక్తిగా చూస్తున్నారు. తమవేపు తిరిగేంతలోపే చూపు మరల్చుతున్నారు. 'ఈ వాతావరణంలో స్నేహితులతో కలసి గుడికెళ్తే ఎంత బాగుంటుంది.' అని ఒక మనసు ఆరాటపడుతోంది. 'ఈ సమయంలో... కిటికీ దగ్గర కూర్చొని అమ్మ ఇచ్చిన వేడివేడి కాఫీ తాగితే ఎంత హాయిగా ఉండేది. ప్చ్... అనవసరంగా మిస్సయ్యా' అని ఒకమ్మాయి అనుకుంటోంది. 'లాంగ్ బెల్ కొట్టే సమయం దగ్గరపడుతోంది. ఇంటికెలా వెళ్లాలో ఏంటో' అని మధనపడుతోంది మరో అమ్మాయి. భౌతికంగా క్లాసులోనే ఉన్నా... వీరి మనసు మాత్రం ఎటో వెళ్లిపోయింది.

"దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. సంశయిస్తూనే కాలేజీకెళ్లా. ఇంటర్వెల్‌లోనూ వర్షం రాలేదు. లాంగ్ బెల్ కొడుతున్నారు. వర్షం ప్రారంభమైంది. బలమైన గాలులు వీస్తున్నాయి. వర్షం తగ్గే సూచనే లేదు. అబ్బాయిలందరూ అలాగే వెళ్లిపోయారు. వీస్తున్న గాలులకి గొడుగులతోపాటు ఎగిరిపోతామేమోనని భయపడి మేం బయటికెళ్లే సాహసం చేయలేదు. 'వర్షం త్వరగా తగ్గితే బాగుండు' అని అనుకుంటూ కారిడార్‌లో నిలుచున్నాం. ఇంతలో...' ప్లీజ్ మీ గొడుగులో నన్ను

బస్టాపు వరకూ డ్రాప్ చేస్తారా?' అని అభ్యర్థించిందో కంఠం. అతను... మా క్లాసులో అందరికన్నా తెలివైన విద్యార్థి. చాలా రిజర్వ్‌డ్ క్యారెక్టర్. అంతమంది అమ్మాయిలున్నా నన్నే అడిగాడు. కాదనలేకపోయా. అతడు బస్సెక్కుతూ 'మెనీ మెనీ థ్యాంక్స్ ఫర్ యువర్ హెల్పింగ్ నేచర్' అని అంటుంటే అలాగే చూస్తుండిపోయా. ఆ సమయంలో అకస్మాత్తుగా వీచిన పెద్దగాలికి నా గొడుగు ఎగిరి పోయిందన్న విషయంగానీ, నేను తడిచిపోతున్నానన్న సంగతీగానీ నాకు గుర్తు రాలేదు'' అని తన అనుభవాన్ని హుషారుగా గుర్తుచేసుకుందా అమ్మాయి.



"మనం కోరినప్పుడు వర్షాకాలం రాదుగా. కాబట్టి వర్షం పడ్డప్పుడే మనం ఎంజాయ్ చేయాలి. చిరుజల్లుల్లో మాత్రం తడుస్తూనే కాలేజీకెళ్లాలనిపిస్తుంది. వెళ్లిన తరువాత జోరుగా వర్షం వస్తే చాలా బాగుంటుంది. కానీ వర్షంలో తడుస్తూ... కాలేజీకెళ్లాలంటే మాత్రం చిరాగ్గా అనిపిస్తుంది. ఎందుకంటే... ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా... మోకాళ్లవరకూ తడిచిపోవడం ఖాయం. మిగితా స్టూడెంట్సూ ! తడిసిపోయేవస్తారు. కొందరు క్లాసుకు ఆలస్యంగా వస్తారు. ఇలాంటి సందర్భంలో పాఠం వినాలన్న ఆసక్తే ఉండదు. గందరగోళంగానూ, చిరాగ్గానూ ఉంటుంది. 'ఇంట్లో ఉంటే బాగుండేది' అని పదేపదే అనిపిస్తుంది. నేను పార్ట్ టైమ్‌గా ట్యూషన్ చెప్పడానికెళతాను. ఈ మధ్య ఓ రోజు ట్యూషను నుంచి ఇంటికొస్తున్నా. బురదెక్కడమీద పడుతుందోనని చాలా జాగ్రత్తగా నడుస్తున్నా. 'హమ్మయ్య... ఇంకో నాలుగడుగులేస్తే హాస్టల్లో ఉంటాను. ఈ రోజు నా డ్రెస్సుకసలు బురదే అంటలేదు' అని ఆనందంగా అనుకుం టున్నా. ఇంతలో... రయ్ మంటూ దూసుకొస్తోందో కారు. "అబ్బ! ఎంత స్పీడో... డ్రైవింగంటే ఇలా ఉండాలి" అని అనుకుంటున్నా. కారు నాకు దగ్గరగా వస్తోంది. వేగం ఏ మాత్రమూ తగ్గలేదు. అప్రమత్తమయ్యేంతలో బురదంతా నా బట్టలపై నిలిచింది. తేరుకునేంతలో ఇంకో కారు మరింత వేగంతో బురదను చిమ్ముకుంటూ ముందుకు దూసుకెళ్లింది. నిమిషాల్లో నా తెల్లటి డ్రెస్ కలర్ ఫుల్‌గా మారింది. నా మనస్సంతా అదోలా అయింది. 'ఇంకా నయం. ఇది ట్యూషను కెళ్లేటప్పుడు జరగలేదు. హాస్టల్ దగ్గరికొచ్చేశా కాబట్టి పర్వాలేదు' అని ఏడవలేక సరిపెట్టుకున్నా" అని చెప్పారు ఉస్మానియా యూనివర్సిటీ బిసిజె విద్యార్థిని ప్రాణహిత.

మీరు క్లాసురూంలో ఉన్నప్పుడు వర్షం కురిస్తే.... వెంటనే వెళ్లి వర్షంలో తడవాలనిపిస్తోందా? మీ మనసూ ఊహల్లో తేలిపోతోందా? వర్షాకాలంలో వర్షం చాలా సార్లు వస్తుంది. కానీ... ఒకసారి చెప్పిన పాఠం మళ్లీ మళ్లీ వినలేం కదా. ప్చ్....!

మురళి పెండ్యాల

అన్ని సినిమాలు ఒకేలా ఉండవు. అన్ని రోజులు ఒకేలా ఉండవు. ఒకసారి ఛాన్స్ ఇవ్వండి..." అంటూ వెంటపడితే కొన్నాళ్ళకు ఆయన డేట్స్ కోసం నిర్మాతలే బారులు తీరాల్సిన సందర్భాలు రావచ్చు. ఏవైనా జరగవచ్చు. "ప్రతిఘటన సినిమాలో సుత్తివేలు వేసిన పాత్ర ఇప్పటికీ మరువలేనిది. సుత్తివేలుగా జంధ్యాల పరిచయం చేసిన ఆయన ఆ రోజుల్లో గొప్ప హాస్యంతోపాటు క్యారెక్టర్ నటునిగా పేరుపొందారు. కొన్ని సినిమాలు తొలి కాపీకి సిద్ధమయ్యాక కేవలం సుత్తివేలు కోసం క్యారెక్టర్ సృష్టించి సినిమా దానికి జతచేసేవారు. అటువంటి సుత్తివేలు నేడు పలు టీవీ సీరియల్స్, కొత్తతరం తీసే చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌కు మకాం మార్చారు. స్నేహ పాఠకులకు కబుర్లు చెబుతున్నారు.

చిన్న పాత్రయినా... దమ్ముండాలి

ఎన్ని రకాల పాత్రలు పోషించినా అందులో దమ్ముండాలి. అప్పుడే అది ప్రేక్షకాదరణ పొందగలుగుతుంది. లేకపోతే చేసినవారే మర్చిపోయే ప్రమాదముంది. అందుకే కథకు సంబంధం ఉన్న ఎటువంటి చిన్నపాత్రయినా బెస్ట్. సంబంధంలేని పెద్ద పాత్ర అయినా అది వేస్ట్. ఇంతకు ముందు దర్శక నిర్మాతలు చెప్పినట్లే రొటీన్‌కు భిన్నంగా ఉండే కథలో నా పాత్ర రొటీన్‌కు భిన్నంగా ఉంటుందనుకుంటూ అదే ఏమిటని మళ్ళీ అడిగితే... అది ఆయన (దర్శకుడు) చెప్పాలి. ఎందుకంటే ఇంత వరకు నా పాత్ర గురించి నేనే వినలేదు. నన్ను పిలిచారంటే.... ఏదో మంచి పాత్రే అయి ఉంటుందని అనుకుంటున్నారు. నటునిగా ఉన్నతస్థితిని చూసిన నాకు నేడు వేసే పాత్రలు ఏ మాత్రం తృప్తినివ్వడం లేదు. ఒకనాడు నాకు శక్తికిమించి పాత్రలిచ్చి ప్రోత్సహించారు. అసలు నేను చేయగలనో లేదోననో అనుమానం చేస్తున్నప్పుడే కలిగేది. అనుకోకుండా అవి సక్సెస్ కావడంతో యాక్సిడెంటల్‌గా ఆర్టిస్టునయ్యాను. ఇది వరకు 1940-50 కాలంలో కుటుంబకథలతో చిత్రాలు వచ్చేవి. ఎన్నో ఆణిముత్యాల్లాంటి కథలతో, హాయిగొలిపే సంభాషణలతో, తృప్తినిచ్చే నటనలతో ఆనాడు ప్రేక్షకుల్ని మురిపించాయి. ఆ తర్వాత 80 నుంచి రాజకీయ నేపథ్య చిత్రాలు మొదలయ్యాయి. అవీ పూర్తయ్యాక 90లో ప్రేమ కథలతో ముందుకు వచ్చాయి. వాటికి సున్నితమైన హింస కూడా జోడించి ఆఖరుకి ఫ్యాక్షనిజం స్థాయికి చేర్చారు. ఆ తర్వాత సాంకేతిక విలువలతో ప్రాధన్యతనిస్తూ చిత్రాలు రావడం ప్రారంభమయ్యాయి. మళ్ళీ ఇప్పుడు ఎటువంటి చిత్రాలు చేయాలన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న ? ఇటీవలే వైవిధ్యమని తీసిన 'ఆ నలుగురు' సినిమా బాగున్నా చిల్లరడబ్బులు కూడా రాల్చలేదు. ఒకనాటి 'ఆత్మ బంధువు' అటువంటిదే... కడుపున పుట్టినవారు సాయం చేయకపోతే ఇంటిలోని పాలేరు సాయం చేస్తాడు... ఇదొక చక్రం. వచ్చిన కథలే చూసిన సన్నివేశాలే మార్చి మార్చి తీస్తుంటారు. నేటి సినిమాను తీరు అదేమరి, బుల్లితెరపై కూడా పలు పాత్రలు పోషిస్తున్నాను. చిన్ని తెర మరీ చిన్నదైపోయింది. పురాణాల్లో తాటకి, కైక, మందర, సత్యాభామ ఇలా కొంత మంది మాత్రమే ఆడ విలన్లుగా ఆనాడు రచయితలు రాశారు. మనం విన్నాం. నేడు ఏ టీవీ ఆన్ చేసినా అందరూ పగ, ప్రతీకారం, హింసలతో పత్రేగిపోతున్నారు. అవి చూసి చాలా మంది మహిళలు 'అరె ఇలా కూడా ఉంటారా... ఇలాగాకూడా చేస్తారా.... అంటూ వారి మనస్సులో విషపు బీజాలు నాటిస్తున్నారు. ❑

వచ్చే వారం మరిన్ని విశేషాలు



క్లైమాక్స్

సినిమా వాళ్లకు మూఢ నమ్మకాలెక్కువ. ఒక పెద్ద డైరెక్టర్ రాజస్థాన్ ఎడారిలో షూటింగ్‌కు వెళ్లాడు. అక్కడ విరామ సమయంలో వారికి ఒక ముసలి వ్యక్తి కనిపించాడు. మాటల సందర్భంలో రేపు వర్షం వస్తుంది షూటింగ్ ఎలా చేస్తారని వ్యక్తి అడిగాడు. ఆశ్చర్యపోయిన డైరెక్టర్ వచ్చినపుడు చూద్దాంలే అన్నాడు. నిజంగా మరుసటి రోజు వర్షంతో షూటింగ్ జరగలేదు. ఆ వ్యక్తి తిరిగి వచ్చాడు. చూశారా నేను చెప్పినట్లే జరిగింది. మళ్లా చెబుతున్నా రేపు ఇసుకతుపాను వస్తుంది అన్నాడు. అది కూడా అచ్చం అలాగే జరిగింది. దాంతో ఆ డైరెక్టర్‌కు ఆ ముసలి వ్యక్తిమీద విపరీతమైన నమ్మకం ఏర్పడింది. రెండు రోజుల షూటింగ్ తరువాత ముసలి వ్యక్తి రావటం మానేశాడు. దిక్కుతోచని డైరెక్టర్ ఎట్టకేలకు అతన్ని పిలిపించాడు. రేపు క్లైమాక్స్ తీయాలి ఏం జరుగుతుందో చెప్పమన్నాడు. నేను చెప్పలేనండీ అన్నాడు. కుదేలైపోయిన డైరెక్టర్ ఏమైంది అన్నాడు. రెండు రోజుల క్రితం రేడియో పగిలి పోయింది. అని ముసలివ్యక్తి తలవంచుకున్నాడు.

సత్య, విజయవాడ.





హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో గుర్తుపట్టేశారా! అర్రే పిల్లలూ! ఆగస్టు 15న మనం ఏం చేస్తాం. ఆ... జండా వందనం చేస్తాం. కదా. జాతీయ జండా అనగానే ఈయన గుర్తుకు రావాలి. ఇప్పడు తెలిసిపోయిందా! మరైతే... వెంటనే కార్డు తీసుకుని రాసి మాకు పంపండి. సరైన సమాధానమైతే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. ఓకేనా. ఈ పని ఇవాళే ఇప్పడే చెయ్యాలని తెలుసుకదా. మా చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు,** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

31.7.05 సమాధానం:
మంగళంపల్లి బాలమురళీకృష్ణ

24.7.05 కు సరైన సమాధానం రాసినవారు

ఎ.రేణుక(10), నల్గొండ. దుస్సా అక్షయ్ కుమార్(5), వరంగల్. ఎస్.రుచికరెడ్డి, రంగారెడ్డి. కె.నరసింహమూర్తి(7), పశ్చిమగోదావరి. ఎం.నితీష్, బి.విష్ణు, ఉదయగిరి. రాళ్ళబండి సౌందర్య (8), ఆదిలాబాద్. జి.సాయిభరత్‌రెడ్డి (7), గుంటూరు. ఎదురూరి వెంకటసాయి నిఖిత (3), కందుకూరు. మల్లికార్జున(9), కందుకూరు, ప్రకాశం. బి.రవి (8), అనంతపూర్. ఆలిబిల్లి (8), నరసాపురం. కె. శివనాయక్ (7), నల్గొండ. శివ(6), ప్రకాశం. పి.ఉపేందర్‌రావు (10), ఖమ్మం. వెంకట సురేంద్ర(3), గుంటూరు. భాగ్యరాజ్(10), ఆదిలాబాద్. కె.నాగఫణీంద్ర బాబు (7), వల్లూరుపాలెం. దంగేటి గేయశ్రీ దేవి (2), తూర్పుగోదావరి. ఎం.మౌనిక, విశాఖపట్నం. ఎం.నిఖిల్ (6), ఖమ్మం. కె.గోపీకృష్ణ (9), విస్సన్న పేట, కృష్ణా. ఎస్.గోపాలరావు (8), విస్సన్న పేట, కృష్ణా. కాకినాడ కిరణ్ కుమార్ (10), శ్రీకాకుళం. డి.లోకేశ్వరరావు (10), విస్సన్న పేట, కృష్ణా. కాలువ శ్రీఅనూహ్య (7), గుంటూరు. టి.రాజేంద్ర ప్రసాద్, కరీంనగర్. బి.అనిల్, మురళీ కృష్ణ, కళ్యాణి, హారిక, సృజన, శ్రీ లేఖ, ఎ.దివ్య (6), ఖమ్మం. ఎస్.ఎ.దుర్గ (8), వైరా. అన్వర్, మహేష్, ఫన్ను, పఠాన్, వేణు మాధవ్, ఖమ్మం. బి.లావణ్య (4), జూలూరుపాడు. (బ్రాకెట్ లోని అంకె వారు చదువుతున్న తరగతి)

ఎటునుంచి చూసినా పద్నాలుగే



మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! పైన కొందరు మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు పంపితే ప్రచురిస్తాం. మా చిరునామా: చిన్నారి చిత్రకారులు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

చిన్నారి చిత్రకారులు

ఎస్‌కె. వహిజాన్, 6వ తరగతి,
సిద్ధార్థహైస్కూల్, యర్రగొండపాలెం.



కోరాడ సత్తిబాబు, పైడిరాజు, గౌరీశంకర్,
10వ తరగతి,
చింతవలస.

నూహియ, 7వ తరగతి,
జి.జి. హైస్కూల్, లాలాపేట.

రంగులు అద్దేద్దాం

హేయ్ బుజ్జాయిలూ... మీకోసం ఆర్టిస్టు అంకుల్ చక్కటి జోకర్ బొమ్మ వేసి పంపారు. జోకర్ భలే ఫోజు పెట్టాడుకదూ. కానీ... అతనికి రంగులు మాత్రం మీరే వెయ్యాలట. మీరు ఆ పని సంతోషంగా చేస్తారని మాకు తెలుసులే. అందుకు ఏం చెయ్యాలంటే... గబగబా మీ అరలో వున్న క్రేయాన్లు, వాటర్ కలర్లు బయటకు తియ్యండి.

చకచకా రంగులు పులిమేసెయ్యండి. అప్పడు జోకర్ రంగులలో మెరిసిపోతాడు. సరేనా!



ఆ ఆరు తేడాలేంటబ్బా!

అట్టమీది కథ

అమృత

ఓ వందేళ్లక్రితం "కారు" అనేది పరమాద్భుతం. అంతెందుకు ఒక యాభై ఏళ్లనాడు ఒక వింత వాహనం. అంతొద్దులే అనుకుంటే...ఇటీవలి పదేళ్లకాలం నుంచి చూస్తే కారు అనేది స్టేటస్ సింబల్, డాబుసరి అనేది పోయి ఉన్నత వర్గాలకు ఒకానొక అవసరంగా తయారయ్యింది. "అంబాసిడర్" కారు చూస్తేనే ఆహా...ఓహో...అనుకునే రోజుల్లో ఫొటో స్టుడియోల్లోనో, జాతరలు-తిరణాల్లో ఉండే డేరాస్టుడియోల్లోనో కారు కటౌట్ ముందు నిలబడి ఒక్క ఫొటో అన్నా దిగేవారు. డబ్బా కెమేరానో, గొప్ప కెమేరానో దగ్గరుంటే దారిపక్కనున్న ఏవరిదో కారు బానెట్‌పై మోచేయి ఆనించి దొంగఫోజన్నా కొట్టి ఫొటో దిగేవాళ్ళు. ఆ కారు గురించి, కార్ లో 'షి'కార్ గురించి సరదాగా తెలుసుకుందామా...

కారులో షికారు

కిశోర్‌కుమార్ హాస్యనటుడిగా నటించిన "చల్తీ కా నామ్ గాడీ" సినిమా గుర్తొస్తే...ఓ పదిమంది పిల్లల్ని వేసుకుని మాట వినని కారుతో తంటాలు పడే సీన్ గుర్తొస్తుంది. మన తెలుగు సినిమాల్లో కీ రాడ్ తీసుకుని కారు ముందుకెళ్లి మొరాయించిన కారుని స్టార్ట్ చేసే పద్మనాభం గుర్తొస్తే నవ్వుకోకుండా ఉండగలమా?! మన తెలుగు సినిమా జమీందార్లకు గుర్రబ్బండి బదులు కారు ఇచ్చి చాలాకాలమయింది. "పచ్చగడ్డి కోసేటి పడుచుపిల్లోయ్..." అని పాడటానికి ఏకంగా చేనుగట్టుకే కారులో వెళ్లిన "దసరాబుల్లోడి" టాప్‌లెస్ ఎర్రకారు గ్రామీణ రైతాంగ యువకుల గుండెల్లో గుబులు రేపింది. "కారులో షికారుకెళ్లే...", "టకటక టకటక టముకుల బండి.." ఇలా సాహిత్యంలో కారు కవితా వస్తువు అయ్యింది.



మొట్ట మొదటి కారు ఇదే

అలా కూడా మనకు కార్లు వాటిల్లో రకాలు కొంచెంగానన్నా పరిచయమయ్యే ఉన్నాయి. అంబాసిడర్, ప్లీమత్, చవర్లెట్, ఫియట్ కార్లు దగ్గర్నుంచి కాంటెస్సా, మారుతీ జెన్, సెలో వరకూ ఎన్నెన్నో రకాలు... మనం ఈ లిస్టు చెప్పుకునేలోపే మరో పది కొత్త రకాల కార్లు మార్కెట్టులోకి వచ్చేస్తున్నాయి. అసలీ కార్లెవరు కనిపెట్టార్రో బాబో...

కారు 'బర్త్ డే'

ఆటోమొబైల్ రంగాన ఈ కారు పుట్టుక ఏదో ఒకానొక రోజులో జరిగింది కాదు. పుట్టిన తరువాత దానికి ఎన్నో రకాలుగా మార్పులయ్యాయి, అవి మరెన్నో మోడల్స్‌గా వృద్ధిచెందాయి. లెక్కపెడితే పేటెంటయిన మోడల్సే ఒక మిలియన్ ఉన్నట్లు వెబ్‌సైట్ వ్యాసాలు ఘోషిస్తున్నాయి. మొట్టమొదటి సారిగా లియోనార్డో డా విన్సీ, ఇసాక్ న్యూటన్ మోటారు వాహనానికి ఊహాచిత్రం గీశారు. సెల్ఫ్ ప్రొపెల్డ్ రోడ్ వెహికిల్‌ను 1769వ సంవత్సరంలో ఫ్రెంచ్ ఇంజినీర్-మెకానిక్ అయిన నికోలస్ జోసెఫ్ కగ్‌నెట్(1725-1804) రూపొందించాడు. దానిని "మిలటరీ ట్రాక్టర్" అన్నారు. ఆ మొట్టమొదటి యంత్రసంచారి అయిన మిలటరీ ట్రాక్టర్‌ను గంటకు రెండున్నర కి.మీ.ల వేగంతో నడుపుతూ ఫ్రెంచ్ ఆర్మీ వారు ఉపయోగించారు. రెండేళ్లకు దాన్ని రోడ్‌మీదకు తీసుకువచ్చాకయాక్సిడెంట్‌కు గురైంది. దాంతో ఆ ప్రయోగాలకు తాత్కాలిక బ్రేక్ వేయాల్సివచ్చింది. ఆ తరువాత స్టీమ్ ఇంజన్‌ను అమర్చి దానిద్వారా నీళ్లుకాగే బాయిలర్‌ను, దానిలోని ఆవిరి శక్తితో పిస్టన్ కదిలి, చక్రాలు తిరగడం ద్వారా కదిలే కారుని పరుగులు తీయించారు. అదండీ కారు రయ్...మన్న విధంబు.

ఆ తరువాత ఎలక్ట్రిక్ ఇంజన్లు, చమురు ఇంజన్లు, ఇప్పటికి

ఎలక్ట్రానిక్, డిజిటల్ కంప్యూటరైజ్డ్ ఇంజన్లతో దూసుకెళు తున్నాయనుకోండి. ఆ కథంతా మనకందుబాటులో ఉన్న సమాచారమేనండి! అయితే ఇప్పటి కథ, జరగబోయే కహానీ, జరగాల్సిన ఎపిసోడ్ ఎవిటీ అనేకదా అసలు విషయం.

అన్నింటా మగవారి దర్జా... పురుషుల హోదా ప్రదర్శించడానికేనా అన్నట్లుగా రూపొందుతున్నాయి. వాటిలో భాగంగా ఈ కార్లు కూడా ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. మరో పక్క అన్ని రంగాల్లో స్త్రీలు కూడా ముందంజ వేస్తున్నారనీ, రోదసిలో కూడా దూసుకెళ్లేంతగా ముందువీరికి వచ్చేస్తున్నారని ఊదరగొడుతున్నారు. రోదసిదాకా మనమూ ఎగిరెళ్లి చూడలేం గానీ... రోడ్డుమీద నాలుగుచక్రాలపై దొర్లుకెళ్లే కారు విషయంలో అతివలకున్న శక్తి సామర్థ్యాలను, అందులోనూ సాగుతున్న వివక్షనూ ఒక్కసారి అవలోకిద్దాం... రండి సార్!

"కారులో షికారుకెళ్లే పాలబుగ్గల పసిడి దానా..."

''చూడండి... కాస్మొటిక్స్, గార్మెంట్స్, జ్యూయలరీ వంటి సింగార వస్తువుల కోసమే ఆడవాళ్లు ఆశపడుతున్నట్లుగా వ్యాపారుల ధోరణి ఉంది. ఈ పాతికేళ్లలో కొంత మార్పు వచ్చిందిలేండి... ఆడవాళ్ల కోసం స్కూటర్, ఆ తర్వాత స్కూటి, ఈ మధ్య యాక్టివా... వంటి టూవీలర్స్ వచ్చాయి. ఆడవాళ్ల కోసం ప్రత్యేకంగా కార్లు ఎందుకు తయారు చేయరు? కొనలేమని భయమా?... నడపలేమనే ఆందోళనా? పోయిన సంవత్సరం జర్నలిస్టు సాయినాథ్ ఒక వ్యాసం రాశారు దానిలో చంద్రబాబు నాయుడు మొదలు దేశంలోని రాజకీయ నాయకులంతా వాళ్ల ఆస్తులను కాగితాల్లో భార్యలపేరనే చూపించారని లెక్కలతో సహా వివరించారు. వాళ్లేకాదు అప్పర్ క్లాసంతా ఆడవాళ్ల పేరుతోనే ఆస్తులు పెడుతున్నారు. అంటే కొనగల స్థాయి ఉన్నవాళ్లనేగా. మనవాళ్లకన్నా ఫారినర్స్ నయ్యమండి. ఈ మధ్య మహిళలు సునాయాసంగా నడిపే కార్లు తయారుచేశారు..."

ఎదుటివాళ్లు వింటున్నారా? లేదా? అనేది చూడకుండా చాలా ఫాస్ట్‌గా ఆమె చెప్పుకుపోతున్నారు.

"పేరు అనంత లక్ష్మి కార్పొరేట్ కాలేజీలో మేథమెటిక్స్ లెక్చరర్..." అంటూ ఆమెను పరిచయం చేశారు ట్రాఫిక్ ఎస్ఐ విశ్వేశ్వరయ్య.

మహిళా కార్ల గురించి అడిగిన మొదటి ప్రశ్నకే ఆమె ఇంతపెద్ద లెక్చర్ ఇచ్చారు. ఎస్ఐ పరిచయం చేసిన తర్వాత మరో ప్రశ్న అడగబోతుంటే, "కారెక్కండి మంచి కాఫీ తాగి తీరిగ్గా చెపుతా..." అంటూ కార్ స్టార్ట్ చేశారు. కొద్ది దూరం ప్రయాణం చేయకమునుపే గ్రామీణ బస్సుల్లో రాసినట్టుగా 'దేవుని స్మరింపుము' అని ఆ కారులో రాయిస్తే బాగుండనిపించింది. ఆమె మాట్లాడటంలోనేకాదు, డ్రైవింగ్ చేయటంలోనూ చాలా ఫాస్ట్ అని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఇంటికి వెళ్ళేలోపే ఆమె నలుగురికి ఫోన్ చేసింది.

కారుదిగుతూ "ఎప్పుడైనా యాక్సిడెంట్ అయినా?" అంటే, కారు మూతి చూస్తే తెలియట్లా అన్నారు. పోయి చూద్దునుకదా... అన్నీ సొట్టలే!

"డెంటర్‌కు నేను రెగ్యులర్ కస్టమర్‌ను కాదులేండి... అయినా ఈ హైదరాబాద్‌లో ఎంత జాగ్రత్తగా నడిపినా ఏదో ఒకటి తగులుతూనే ఉంటుంది..." అంటూ ఆమె లోపలికి వెళ్లారు.

పావు గంటలో మూడు మారుతీ కారుల్లో ఆడవాళ్ళు పిల్లగుంపుతో దిగారు. అందరూ హాల్లో కూర్చున్న తర్వాత చాలా విషయాలు చర్చకొచ్చాయి. అక్కడకు వచ్చినవారంతా గృహిణులే. ముఖ్యంగా ఆడవాళ్ళు కార్లు డ్రైవ్ చేయడం నేర్చుకోవటంవల్ల గతంలో కన్నా పని భారం పెరిగిందనేది సారాంశం. డ్రైవింగ్ నేర్చుకోవడంతో ఇప్పుడు ఉదయాన్నే స్కూల్‌కు పిల్లల్ని రెడీ చేయడంతోపాటు స్కూల్ దగ్గర దిగబెట్టటం కూడా వీళ్ళ వంతైందట. ఇక బంధువులెవరైనా వస్తే సిటీలో తిప్పటం, షాపింగ్‌కు తీసుకుపోవటం అదనపు భారమైంది. మగవాళ్లు మాత్రం అర్ధరాత్రెప్పుడో తప్పతాగి ఇంటికి చేరుతున్నారట. ఫోష్ కల్చర్‌లో ఇదంతా మామూలేనంటారు.

"వంటింట్లోకి పో...!"



ప్రపంచంలో మొట్టమొదటి కార్‌రేస్ మహిళనుద్దేశించి గ్యాలరీలో ఉన్న కొంతమంది అరచిన అరుపు-''వెనుదిరిగి వంటింట్లోకి పో'' అని! ఆ మొట్టమొదటి కార్‌రేస్ మహిళ జెనిత్ గూత్రీ ఆ మాటలకు ఎంతో నొచ్చుకున్నా... ఆగిపోలేదు. ఏమంటుందో చూద్దాం. "1978వ సంవత్సరంలో జరిగిన ఇండియానా పొలిస్-500 రేస్ పోటీల్లో పాల్గొవడానికి వచ్చినపుడు ఆ కేకలు విన్నాను. వంటింట్లోకి పో అన్న ఆ అరుపు ఆ క్షణాన నన్నెంతో దుర్బలత్వానికి గురిచేసింది. కానీ ఆ స్థితినుంచి కొద్ది క్షణాల్లోనే బయటపడాల్సివచ్చింది. ఎందుకంటే రేసుకి సిద్ధమై పాల్గోబోతున్న నాకు ఏడుస్తూ కూర్చోడానికి ఏ రూమ్ లేదు. అలా కూలబడ్డానో...నాకొచ్చిన ఛాన్సు పోయినట్లేనని తమాయించుకుని పోటీకి సిద్ధపడ్డాను. నన్ను నేనొక మిషన్‌లాగా సిద్ధపరుచుకున్నాను. ట్రాక్ మీదకెళ్లాను. ఏదో విప్లవం తెచ్చేస్తున్నానని, ఆడవాళ్లిలాంటి పనులు చేయకూడదని, ఆడవాళ్లు బలహీనులని, సహనం ఉండదని, బుద్ధి నిలకడుండదని, ప్రమాదకారులని ఇలా ఎన్నో...ఎన్నెన్నో అన్నారు. అన్నింటినీ పక్కన పెట్టి సాధించాను. అంతే...అలా అన్నవాళ్లందరూ నా చుట్టూ మూగారు. కారు డ్రైవర్‌గా నా సామర్థ్యాన్ని పొగిడారు. ట్రెన్‌టాన్(ఎన్ జె) లో జరిగిన ఆ రేస్‌లో పాల్గొనవద్దని బహిష్కరణలతో కూడిన ఎన్నో బెదిరింపులు కూడా వచ్చాయి. కానీ నాది సాహసాలు చేయాలనే స్వభావం. నా పదహారో ఏట పారాచూటింగ్, 17వ ఏట పైలెట్ లైసెన్స్ సాధించాను.

సౌదీ ఔరత్ డ్రైవింగా..?!

ముస్లిం దేశాలలో ఇప్పటికీ కొన్ని కొన్ని వృత్తులలో మహిళలను నిషేధించడం, అందులో భాగంగా డ్రైవింగ్‌లో మహిళలను లేకుండా చేయడం ఏం బాగోలేదని సౌదీ మొట్టమొదటి పైలెట్ హనాడీ ఇండీ అంటోంది. ఆవిడేమంటున్నారంటే... "కారు డ్రైవింగ్‌ను మహిళలకు దూరంగా వుంచిన ఒకేఒక్క దేశం ఈ సౌదీ అరేబియాకు చెందిన మక్కా అని అంటారు. ఇలాంటి నిషేధం అమలుపరిచేందుకు విదేశీ డ్రైవర్లను పెట్టుకుని బిలియన్ల కొద్దీ డాలర్లు (సంవత్సరానికి 12 బిలియన్ రియాల్స్) నష్టపోడానికైనా సిద్ధపడుతున్నారే గానీ సౌదీ మహిళా డ్రైవర్లను ప్రోత్సహించడంలేదు. ఈ స్థితి పోవాలి. నేను సౌదీ మొట్టమొదటి మహిళా పైలెట్‌గా నియమితురాలినే కానీ, ఇప్పటికీ ఎన్నో వివాదాల్ని, వ్యతిరేకతల్ని సాంప్రదాయ ముస్లిం మేధావుల్నుంచి ఎదుర్కొంటూనే ఉన్నాను."

అక్కడ జరిగిన చర్చల్లో మరో అంశంపై వాళ్ళు కారాలు మిరియాలు నూరారు. మిడిల్ క్లాస్‌కు ఓ మెట్టు పైనున్న మహిళలుకూడా ఈ మధ్య కార్లు వేసుకుని రైయ్... రైయ్‌న తిరగటం వాళ్ళు జీర్ణించుకోలేకపోతున్నారు. పదిహేను వందలు పెట్టి ముందుగా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. మారుతీ-800 సెకండ్ హ్యాండ్ కార్లు 40, 50 వేలకే దొరకటం ఇందుకు కారణం. కార్ మార్కెట్‌లోనో, బెంగుళూరు, ఢిల్లీలోనో కారుచౌకగా తెస్తున్నారనేది వాళ్ల అభియోగం. ఈ విధంగా అందరూ కార్లువేసుకుని తిరిగితే తమ ప్రత్యేకత ఏముంది?... అనేది వాళ్ల ప్రశ్న. డ్రైవింగ్ చేసే సమయంలో ఎదురుగా వచ్చే కారు డ్రైవర్ల ప్రవర్తన ఎలా ఉంటుందో చెప్పటానికి వాళ్ళు

నిరాకరించారు. అదే ప్రశ్నకు మధ్య తరగతి మహిళా కారు డ్రైవర్లు చెపితే అప్పుడు తెలిసింది! అప్పర్ క్లాస్ మహిళలు ఎందుకు చెప్పలేదో! కార్ డ్రైవ్ చేసే మహిళలపట్ల మగడ్రైవర్లు చిన్నచూపు చూస్తున్నారని వాళ్ళు కుండ బద్దలు కొట్టినట్టుగా చెప్పారు. ఇంతకీ వాళ్లేంచెప్పారంటే... "వ్యూ మిర్రర్‌లో కారు డ్రైవ్ చేస్తున్న మహిళ ముఖం కనిపిస్తే చాలు, సైడివ్వరు. హారన్ కొట్టీ... కొట్టీ... మన చేతులు నొప్పులు పుట్టాల్సిందే. ఇక సిటీలో ఒన్‌వే కారణంగా ఎదురుగా వాహనాలు వచ్చే అవకాశం లేదు. సిటీ ఔట్ స్కట్స్ దాటిన తర్వాత, ఒన్‌వే లేనిచోటా, చాలా సమస్యగా ఉంటుంది. మీదికి దూకించినట్టుగా స్పీడ్‌గా వచ్చి ఒక్కసారిగా సైడ్ తీస్తారు. ఆ సమయంలో గుండె గుంపెడవుతుంది. రాత్రిపూట పది గంటలు దాటిన తర్వాత మాత్రం బంధుమిత్రులు పక్కసీట్లో ఉన్నా డ్రైవింగ్ సీట్‌లో మాత్రం కూర్చోం. తాగుబోతుల బెడద ఎక్కువగా ఉంటుంది. అందుకే మా మగవాళ్ళు సైతం ఆ సమయంలో డ్రైవింగ్ చేయడానికి ఇష్టపడరు..." అంటూ సమస్యలు చెప్పుకొచ్చారు. పోలీసుల గురించి చెపుతూ ఆడవాళ్ల పట్ల వారు చూసీ చూడనట్టుగా పోతుంటారని సంతోషపడ్డారు.

ఇదే విషయాన్ని పోలీసులతో ప్రస్తావిస్తే, ఆడవాళ్ళలో ర్యాష్ డ్రైవింగ్ చాలా తక్కువ. అందుకే పెద్దగా యాక్సిడెంట్ కేసులు రావు. మహిళలు డ్రైవ్‌చేసే కారును ఇతరులు ఢీకొట్టినా ఎక్కువ మంది మహిళలు కేసు పెట్టటానికి ఇష్టపడరు. వాళ్ళ భర్తలు కూడా కంప్లైంట్లు, ఎంక్వయిరీలు ఎందుకనే ధోరణిలోనే ఉన్నారు. అందుకే సహజంగా కేసులురావు..." అంటారు.

కారు డ్రైవ్ చేసే మహిళల

గురించి ఆర్టీఓ ఆఫీసువాళ్ళూ పాజిటివ్‌గా స్పందించారు. "లైసెన్స్ తీసుకున్న వారిలో 50శాతం మంది డాక్టర్లు, లాయర్లు, లెక్చరర్లు, బ్యాంక్ ఆఫీసర్లు. మిగతావారు రకరకాల వర్గాలకు చెందినవారు. హైదరాబాద్ సిటీ వాహనాల రాకపోకల్లో రెండో ప్లేస్‌లో ఉన్నప్పటికీ, లైసెన్సులు తీసుకుంటున్న మహిళల పర్సంటేజ్ చూస్తే ఒక్క శాతం కూడా లేదనే విషయాన్ని స్పష్టం చేశారు.

ఏది ఏమైనా కార్లు నడిపే మహిళలు మాత్రం పట్టణాల్లో రోజు రోజుకూ పెరుగుతున్నారు. పుకార్లు షికార్లు చేసినంత స్పీడుగా కాకపోయినా, గరిటతిప్పినంతా సులభంగా స్టీరింగ్ తిప్పుతున్నారు. ఆత్మస్థైర్యంగా నడుపుతున్నారు. వీళ్ళ డ్రైవింగ్‌లో యాక్సిడెంట్లు కూడా తక్కువగానే నమోదవుతున్నాయి. అందుకే మరెన్నో కార్లు రోడెక్కనున్నాయి. త్వరలో చూడబోతున్నాం... షికార్ల సైయ్యాట. ❑

ఆరోగ్యం

ఆరోగ్య రక్షణలో అయోడిన్

డా॥ ఆరవీటి రామయోగయ్య

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ అంచనాల ప్రకారం ప్రపంచంలో దాదాపు 160 కోట్ల మంది ప్రజలు అయోడిన్ లోపం ఉన్న ప్రాంతాలలో జీవిస్తున్నారు. దాదాపు 65.5 కోట్ల మంది ప్రజలు గాయిటర్ (గొంతుపై థైరాయిడ్ (గ్రంథివాపు) వ్యాధితో జీవిస్తున్నారు. మనదేశంలో ప్రతి ఐదుగురు వ్యక్తుల్లో ఒకరు ఏదో ఒక స్థాయి అయోడిన్ లోపంతో బాధపడుతున్నారు. మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాలు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో అయోడిన్ లోపం ఎక్కువగా ఉంది.

అయోడిన్ ప్రకృతిలో లభించే ఒక ధాతువు. ఇది మానవ శరీరానికి చాలా అవసరం. శారీరక, మానసిక పెరుగుదల అయోడిన్‌పై ఆధారపడి ఉంటుంది. అంటే వ్యక్తి తెలివితేటలు, శారీరక దారుఢ్యం అయోడిన్‌పై ఆధారపడి ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే అయోడిన్ లోపం జాతి జీవన్మరణ సమస్య.

అయోడిన్ ప్రకృతిలో లభించే ఒక ధాతువు. ఇది మానవ శరీరానికి చాలా అవసరం. శారీరక, మానసిక పెరుగుదల అయోడిన్‌పై ఆధారపడి ఉంటుంది. అంటే వ్యక్తి తెలివితేటలు, శారీరక దారుఢ్యం అయోడిన్‌పై ఆధారపడి ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే అయోడిన్ లోపం జాతి జీవన్మరణ సమస్య.

అయోడిన్ సాధారణంగా భూమిలో ఉంటుంది. కొండ ప్రాంతాలలో, వరదలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలలో భూమిలో అయోడిన్ తక్కువగా ఉంటుంది. ఈ విధంగా అయోడిన్ ఎక్కువగా ఉండే ప్రాంతాలలోని ఆహార పదార్థాలలో అయోడిన్ ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాల సముద్రపు గడ్డి మొక్కలు తప్ప అయోడిన్ ప్రత్యేకంగా లభించే ఆహార పదార్థాలు లేవు.

అయోడిన్ లోపం వల్ల సంభవించే దుష్పరిణామాలు ఎంత తీవ్రమైనవంటే యునిసెఫ్ అంచనాల ప్రకారం 1990 సంవత్సరంలో గర్భవతులైన వారిలో ఒక కోటీ 80 లక్షల మంది మహిళలు అయోడిన్ లోపం కలిగి ఉన్నారు. వీరిలో 60 వేల మంది గర్భంలోనే శిశువు చనిపోవడం, పుట్టిన కొద్ది గంటలకు చనిపోవడం జరిగింది. దాదాపు లక్షా ఇరవై వేలమందిలో గర్భధారణ, ప్రసవం సక్రమంగానే జరిగింది. అయితే వీరు పుట్టుకతోనే థైరాయిడ్ హార్మోన్ లోపానికి గురయ్యారు. వీరినే క్రెటిన్స్ అంటారు. వీరు మానసికంగా, శారీరకంగా ఎదగరు. పూర్తిగా ఇతరులపై ఆధారపడతారు. అంతేకాకుండా అయోడిన్ లోపంగల ప్రాంతాలలో ప్రతి ఒక్కరిలో మేధాశక్తి పది శాతం తక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ రోజుకు 150 మైక్రోగ్రాముల అయోడిన్ సరిపోతుంది. సంవత్సరానికి ఒక వ్యక్తికి కావలసిన అయోడిన్ ఖరీదు కేవలం మూడు రూపాయలు మాత్రమే. దీనికి సంబంధించిన అవగాహన లోపం వల్ల మన జాతి జీవితంతో అయోడిన్ చెలగాటమాడుతోంది. గర్భవతులలో అయోడిన్ లోపిస్తే గర్భస్రావాలు, బరువు తక్కువ జననాలు, చెవిటి, మెల్లకన్ను, బుద్ధిమాంద్యం గల పిల్లలు పుడతారు. తెలివితేటలు తక్కువగా ఉండే పిల్లలు కూడా పుడతారు. వివిధ రకాల అంగవైకల్యం గల పిల్లలు, క్రెటిన్స్ పుట్టవచ్చు. అయితే అయోడిన్ లోపాన్ని నివారించడానికి అయోడిన్ కలిగిన ఉప్పును వాడితే సరిపోతుంది. ❑



స్పెషలిస్ట్

రాజకీయాలు అంతగా తెలియని ఒక యువకుడు విలేకరిగా ఉద్యోగంలో చేరాడు. శిక్షణ కూడా పూర్తి చేసుకొని ఒక రాజకీయ పార్టీ వార్తలు కవర్ చేయటానికి వెళ్లాడు. కొన్ని వారాలు గడిచిన తరువాత ఒక రోజు ఆసుపత్రికి వెళ్లాడు. నేను కంటి-చెవి స్పెషలిస్టును కలవాలి అప్పాయింట్‌మెంట్ కావాలన్నాడు. అక్కడున్న యువతి ఆశ్చర్యపోయింది. సార్ మాదగ్గర కంటి స్పెషలిస్టు, చెవి స్పెషలిస్టు, ఇలా ప్రతిదానికి ఒకరు ఉన్నారు గాని మీరు అడుగుతున్నట్లు కంటి-చెవి స్పెషలిస్టు ఎవరూ లేరు అని సమాధానమిచ్చింది. సంతృప్తి చెందని ఆ విలేకరి మరో రెండు ఆసుపత్రులు తిరిగాడు. అన్ని చోట్లా అదే సమాధానం. నాలుగోచోట అక్కడి రిసెప్షనిస్టు అసలు మీ సమస్య ఏమిటి అని అడిగింది. ఏం లేదు. నా వృత్తిలో ప్రతి రోజు నా చెవులకు వినిపిస్తున్నది ఒకటి కంటికి కనిపిస్తున్నది ఒకటి. అంతా గందరగోళంగా ఉంది అన్నాడు.

సత్య, విజయవాడ.

కథ

ఆకలి కడుపు నీతి

శ్రీలత

మహబూబ్‌నగర్ చుట్టూ కొండలే. ఊళ్లోనూ కొండలుంటాయి. ఒకప్పుడు వర్షాలు సరిగా పడి సీతాఫలాలు విరగగాసినపుడు ఆ వాతావరణం అంతా పచ్చి వాసనతో నిండి ఉండేది. కొంచెం ఊరు ఒక కొండ... మళ్ళీ కొంచెం ఊరు ఒక కొండ. వర్షమొస్తే భలే తమాషా. కొండ అవతల పడితే ఇవతల పడేది కాదు.. అల్లరి పిల్ల కళ్ళాపి చల్లినట్టు అక్కడ తడిపేస్తే ఇక్కడ పొడిగా చేసేది.

కరువు కాటకం అనావృష్టి పొట్టను చేతపట్టించింది. జమీలను, రైతుల్ని చేసి, రైతులను కూలీల్ని చేసి, కూలీల్ని వలసలు పంపింది. కూలీలకు పాలమూరు ప్రసిద్ధం అని పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఆకలికి ఆదర్శంగా నిలిచింది. చిన్నతనం పోగొట్టుకున్న నేను పెద్దతనాన్ని తలుచుకు బాధపడుతున్నా...అన్ని చోట్లా వర్షాలు పడుతున్నా ఈ కరువుజిల్లాలో చిరుజల్లులు లేవేమిటాని ఆలోచిస్తూ రోడ్డు పక్కన నిలబడ్డ నా ముందు దుమ్ము రేపుతూ ఆటో ఆపి అడిగాడు అతను. "యాడికోవాలమ్మా" అని.

"న్యూటౌన్" అన్నా ఎక్కబోతూ. మామూలుగా ఐదురూపాయలు తీసుకుంటారు. మీటరు లాంటివేవీ ఉండవు. దారిలో ఆ దారివాళ్ళెవరయినా ఆపితే వాళ్ళనూ ఎక్కించుకుని చిన్ని సిటీబస్‌లా తిరుగుతుంటారు ఊరంతా.

"ముప్పై రూపాయలయితది" అన్నాడు మురికి బనియను కిందికి లాక్కుంటూ.

"ఏంటి ముప్పైరూపాయలా? నేను రోజూ ఐదురూపాయలే ఇస్తానే" అన్నా

"ఔమల్ల! రోజు లెక్కగాదు ఇయ్యాల" అన్నాడు నింపాదిగా.

"ఏవయిందీరోజు అన్నా". పేపర్లో ప్రత్యేక వార్తలేవీ చదువలేదు.

"ఎవడో ఓ పెద్ద రౌడీగాన్ని ఇంకో రౌడీ సంపేసినాడంట. సెంటరు, రోడ్లు బందు జేసింద్రు" అన్నాడు.

"వాళ్ళు చావడానికి నువ్వు రేటు పెంచడానికీ సంబంధం ఏవిటయ్యా? ఇదేవయినా న్యాయంగా ఉందా?" అన్నా దబాయింపుగా మళ్ళీ.

"న్యాయం గీయం మాకు దెల్వద్ తల్లీ! కడుపు నింపుకోనీకె కష్టం చేసెదొక్కటి దెలుసు" అన్నాడు ప్రశాంతంగా.

చిర్రెత్తుకొచ్చింది. "మరీ ఇంతగా పెంచితే ఎలాగయ్యా! అసలెందుకు పెంచారు?" అన్నా.

"ముందు ఆటో ఎక్కు బిడ్డా" అని స్టార్ట్‌చేసి మెయిన్ రోడ్డు బందయితే సుట్టూ దిరిగెళ్ళాల మల్ల! పెట్రోలు ఎక్కువ గాలదూ?" అని ఆగాడు. ఆటో ఎత్తికుదేయడం వల్ల తల టాపుకు టపీమని కొట్టుకుంది. "అమ్మ" అనేలోపే మళ్ళీ మొదలెట్టాడు.

"నడిపినా నడపకున్నా ఆటోకి రోజుకు యాభైరూపాయలు గట్టాలె! లేకపోతే గది బందయితాది? వంటిమీద బట్టలమ్మయినా కిరాయిగట్టంటరు" అని ఎత్తికుదేశాడు. "యాడ్నో యెవుడో యెవుడ్నో సంపితే గీడ బందు. యాడ్నో లొల్లయితే గీడబందు. గొప్పోల్లు పుడితెబందు, సస్తెబందు. ఒకనిమీద ఒకనికి కోపమొస్తె రోడ్డుమీన బందు. సంతోసం ఎక్కువైతే బందు. గిదేందమ్మ! పేదోల్ల ఆకలి గురించి బందుజేయ రాదుండి దమ్ములుంటే!" మళ్ళీ తల టపీమని టాపుకు కొట్టుకుంది. "కొంచెం మెల్లగా పోనీ" అన్నా, "ఎంత నిదానంబోయినా గట్టే ఎగుర్తది, రోడ్డు గట్లుంది మల్ల!" అని..."బిడ్డా ఓ మాట జెపుత జర ఇనుకుంటవ్! మీ లెక్క ఉద్యోగాలు జసేటోల్లకి బందంటె ఖుషి అయితది. బయిటి చాకిరి దప్పిపాయననుకుంటరు. ఇంట్లనే ఉంటరు ఖుషీ మీన!"

"మేమింట్ల గూసుంటె ఎట్ల నడుస్తది బిడ్డా! నా పెండ్లం బాసన్లు దొమనీకె వోకుంటె ఇంటమ్మ ఊకుంటాది? జీతం బందు జేస్తది. పోరగాండ్లు ఇంట్లుంటెజాలు, నాయనా పెన్సలు, నాయనా బలపాలు, నాయనా పుట్నాలు, అని దిమాక్ పెరక్కదింటరు. ఇద్దరు జాలని పిల్లలు బుట్టేది బందుజేసినా! అయితేంది, మా అమ్మనాయనల జమానల పదిమంది కయ్యే కరుసు గిప్పుడు ఇద్దరికయితది. బందు జేసి ఏం ఫాయిదమల్ల. పదిమందుంటె పదిమందిని కూలికిపంపితె గిట్ల రోజుకు వందయాభైరూపాయలొచ్చు. ఇంటోల్ల మందరం బిరియాని దింటుంటిమి. గది బందు. ఇద్దరు పిల్లలేగద మంచిగ సదివిచ్చుకుందమంటే మావల్లయితాది?

చవరస్తల సోగ్గాడయితడు కొడుకు, గుండెలమీద కుంపటయితది బిడ్డ పోరగాన్ని పనిలవెట్టు, పిల్లదాని పెండ్లిజెయ్యి అంటనని ఇంట్లకొస్తెజాలు పెండ్లాం మూతి బందు. సత్తుగిన్నెల సంకట్ల ఉల్లిగడ్డ బందు."

అతని వాగ్ధాటి ఆగట్లేదు. నాకు చెబుతున్నట్టుగా లేదు. గాలికో పూలకో చెబుతున్నట్టు తనకు తానే తనను మననం చేసుకుంటున్నాడు. ఆపాలనిపించలేదు. ఆటో హోరులో కూడా అతని స్వరం స్పష్టంగా వినిపిస్తోంది. తనను తానే ఎంత గట్టిగా తలుచుకుంటున్నాడో.

"మేము సిన్నగున్నపుడు అడుక్కుంటె యాయమ్మన్నగింత సద్దన్నం సద్దికూర వెడుతుండె. ఫిరజులొచ్చినంక గదిగూడ వాల్లే దాపెట్టుకదింటున్నరు. సద్దన్నం బందు. సూసినావమ్మ ఏది యాడ బందయినా మా బతుకులకే తగుల్తది మల్ల. రేషన్ దుకానం బందయితే బియ్యం బందు. కిరానం దుకానం బందయితే ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ, కారంపొడి అన్ని బందు. ఏపూట కాపూట కొనుక్కునేటోల్లం ఏది బందయినా మా కడుపు బందు. గాబందు గీబందు అనెబదులు పేదోల్ల బతుకులు మారేందుకు ఏదన్నా బందనరాదుండి" అన్నాడు బరువుగా.

"చాలా బాగా మాట్లాడుతున్నావే. కొంచెం ఆపు అరటి పండ్లు తీసుకోవాలి" అని. అలా మధ్యలో ఆటోలు ఆపి అవీ ఇవీ కొనుక్కుని వెయిట్ చేసినందుకు కొంచెం ఎక్కువ డబ్బులివ్వడం మాకూ, తీసుకోవడం వాళ్ళకూ అలవాటే. అందుకే సిటీల్లోకంటె చిన్న జిల్లాల్లోనే జీవితం సౌకర్యవంతంగా ఉంటుందేమో.

"ఎంతకిస్తావు డజను" అన్నా అరటిపండ్ల ఆవిడను. "ఇర్వై ఐదురూపాల్". అంది నిలకడగా. "అమ్మోవద్దులే" అని. పక్కనే మల్లెపూలగంప దగ్గరకెళ్ళా ఒక మూర తీసుకుందామని. టక్కున రేటు చెప్పింది. మూర ఆరు రూపాయలని" మాట్లాడకుండా వచ్చి ఆటోలో కూర్చున్నా. ఇదంతా గమనించినట్టున్నాడు. "సూసినావమ్మ! మమ్మల్ని బత్కనీకె కాలం ఎట్ల తయ్యార్ జేస్తదో. గిప్పుడు జరకంత సంపాయిస్తే బందునాడు బువ్వెల్లిపోతది". అన్నాడు.

"బావుంది నీ తర్కం. ఇదే మా యిల్లు ఆపు" అని దిగి పర్సులో నుండి ముప్పై రూపాయలు చేతికివ్వబోయా.

"ఊకనే అన్నలే బిడ్డా! కష్టానికి మించి దీసుకుంటె కడుపుకువట్టదంటరు. ఆడబిడ్డవు నీతాన అన్యాయమెందుకు. ఎంత సెట్టుకు అంతగాలంటరు. నీవు సంపాదించ్చుకున్నయి నేనెట్ల దోసుకుంట. నీవె కరుసువెట్టుకో బిడ్డా!" అని రివర్స్ తీస్తున్న ఆటోని ఆపి, "ఫర్వాలేదు ఉంచుకో" అన్నా.

"వద్దుబిడ్డా! మాకు సచ్చేదంక మిగిలే సంతోసమేందంటె యెవుర్నీ అన్యాయం జెయ్యలేదన్న దయిర్నమే బిడ్డా! సల్లగుండు!" అని వెళ్ళిపో యాడు. ఆ ఆకలి కడుపుకున్న నీతిని అలాగే చూస్తుండిపోయా! ❑

పప్పెట్ ఇంటర్వ్యూ

మూసేసే ఖర్చుతో ఆర్టీసీ నడపొచ్చుగా...!

సింధు

పట్టువదలని విక్రమార్కుడు జమ్మి చెట్టెక్కి భేతాళుణ్ణి భుజానేసుకుని కిందకు దిగాడు. "ఎందుకు రాజా వృధా ప్రయాస? ఇన్నేళ్లు గడిచినా నేనేసిన ఒక్క ప్రశ్నకూ సమాధానం చెప్పలేకపోయావు. ఇక నేనెప్పటికీ నీ వశం కాను. నన్నొదిలేయ్!" రెచ్చగొట్టే రీతిలో భేతాళుడు వ్యాఖ్యానించాడు. "అదేంటి భేతాళా! నా పరాక్రమాన్నే శంకిస్తున్నావా?" విక్రమార్కుడికి కోపం వచ్చింది. "నన్ను మోసీ .... మోసీ.... అరిగిపోయిన నీ భుజమే నా మాటలకు సాక్ష్యం రాజా. రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. అప్పటి ప్రశ్నలకే సమాధానం చెప్పలేని నువ్వు ప్రజాస్వామిక ప్రభుత్వాల్లోని జిత్తులమారితనాన్నేం గుర్తించగలవ్! నన్నొదిలేయ్ రాజా...."

"భేతాళా నీతోపాటు నేనూ మారాను. ఒక్క అవకాశం ఇవ్వు..."

"సరే రాజా! ఇప్పుడు భూలోకంలో ఆర్టీసీపై పాలకుల, కార్మికుల మధ్య రసవత్తర నాటకం నడుస్తోంది. అదే నేను వెయ్యబోయే ప్రశ్నకు తగిన కథ. నువ్వు కెమేరామెన్ అవతారమెత్తు. నేను విలేకరిగా నీ వెన్నంటి వస్తా. అదుగో రవాణా శాఖా మంత్రి కన్నా లక్ష్మీనారాయణ. పద ఇంటర్వ్యూ చేద్దాం"

\+ + +

"నమస్తే సార్! మేం బివిటివికి చెందినోళ్ళం. నాపేరు బి. తాళ్"

"మీరెవరయ్య బాబూ... అసలే ఆర్టీసీ వాళ్ళతో చస్తుంటే... అసలు మీరెలా వచ్చారు?" మంత్రి మాంచి కాకమీదున్నారు. "సార్, సార్ కోప్పడకండి. ఆర్టీసి వారి రచ్చగురించి ఇంటర్వ్యూ చేయడానికే మేం వచ్చాం. పైగా మా బేతాళ్, విక్రమార్క్ (బివి)టీవీ కొత్తగా ప్రారంభం కానున్న ఛానల్. సహకరించండి సార్" అనగానే ఇదేదో కొత్త టీవీ కనుక తన అభిప్రాయాలతో బురిడీ కొట్టించి ప్రచారం పొందొచ్చుననుకుని 'సరే, అడగండి" అన్నారు.

"ఆర్టీసీ వాళ్ళు మొన్నటి ఎన్నికల్లో మీకు ఓట్లేసి గెలిపించారు కదా! ఇంతలోనే సమ్మెకు దిగారెందుకు సార్?"

వెంటనే మంత్రి స్పందిస్తూ "భలే ప్రశ్న వేశావయ్య అసలు ఆర్టీసీని ఏర్పరిచిందే మా పార్టీ. అందుకనే ప్రతిపక్షంలో ఉండగా ఆర్టీసీ సమ్మెను బలపర్చాం. అధికారానికొచ్చాక రూ 600 కోట్ల ప్యాకేజీ ప్రకటించాం. ఇక శ్రద్ధగా పనిచేసి ఆర్టీసీని బతికించుకోండి మొర్రో అంటే... సమ్మె చేసి చంపేస్తాం కుర్రో అంటున్నారు."

"భళా సార్ భళా. భలే చెప్పారు. అప్పు చెల్లింపుకు దీర్ఘకాల ప్యాకేజీనిచ్చి, ఆర్టీసీపై వేసిన భారాలను తగ్గించమంటున్నారు. దీనికీ పైలాగే ఘాటుగా చెప్పండి సార్" దీంతో సంబరపడ్డ మంత్రి సమాధానాన్ని ప్రారంభించారు. "వేం భారాలేశామా? చంద్రబాబు వేశారయ్యా. ఆయనే పన్నులు పెంచి పదేళ్లలో రూ. 2వేల కోట్లు పిండుకున్నారు. అప్పుడే ఆర్టీసీ 13 వందల కోట్ల నష్టాల్లో పడింది. ఆర్టీసీ కొంప ముంచింది ఆయనేనయ్యా. ఆయన్ని దించేందుకు మేము ప్యాకేజీనిచ్చాం. తమిళనాడు, కర్నాటక ఆర్టీసీలను చూసి వీళ్ళనీ మారమన్నాం. తప్పా?" మంత్రి ఎదురు ప్రశ్నించారు. "కానే కాదుసార్. అయితే.. చూడడం ఎందుకు... గతంలో చూసిన లెక్కలే ఉన్నాయని కార్మికసంఘాలు అంటున్నాయి. కర్ణాటకలో 17 శాతంగా ఉన్న పన్నును 3-6కి తగ్గించాకే అది లాభాలబాట పట్టిందనీ, మన రాష్ట్రంలోనూ 12.5 శాతంగా ఉన్న పన్నును తగ్గించమంటున్నామనీ అవి అంటున్నాయి. గత తొమ్మిదేళ్ళలో వాహన పన్ను పెంచి రూ 1443 కోట్లు, ఉచిత ప్రయాణ రాయితీల కింద గత పదేళ్ళలో 1909 కోట్లకుగానూ 400 కోట్లు చెల్లించి 1509 కోట్ల భారం ఆర్టీసీ పైకి నెట్టారనీ, ఈ రెండింటిలో ఏ ఒక్క భారాన్ని తిరిగి చెల్లించినా ఆర్టీసీకి అసలు నష్టాలే ఉండవనీ అంటున్నాయి." మంత్రి

మధ్యలో అడ్డుపడతాడేమోనన్న భయంతో బి. తాళ్ తనవద్దఉన్న లెక్కలను గడాగడా వల్లెవేశాడు.

"అవునయ్యా పన్నులేశాం. ఎవరి మీద వేయడం లేదు. చివరకు పేదోళ్ళు కొనే నూకల మీదా, వాళ్ళు వాడే ఉప్పు మీదా పన్నువేశాం కదయ్యా. అలాంటిది 20వేల బస్సులున్న ఆర్టీసీ మీద పన్నులేయకుండా ప్రభుత్వమెలా నడవాలి. నువ్వే చెప్పు" మంత్రి ఎదురు ప్రశ్నించాడు. "అవునవును సార్... నాకే ఓ చిన్న సందేహం... కండక్టర్లను తొలగించి డ్రైవర్లే టిక్కెట్లిచ్చేలా 3వేల బస్సుల్లో టిమ్స్‌ను ప్రవేశపెట్టడం, రిజర్వేషన్ సెంటర్లను ప్రయివేటీకరిస్తూ కంప్యూటర్ నెట్‌వర్క్‌ను పెంచి ఉద్యోగులను తొలగించడం... ఇవి కూడా ఉపాధి చూపడానికేనా సార్!" ఆపీ ఆపకముందే మంత్రి స్పందిస్తూ "భలే వాడివయ్యా. ఆర్టీసీని నష్టాలనుంచి గట్టెక్కించేందుకే ఇవన్నీ చేస్తున్నాం. ఎన్ని చేసినా సత్తా చూపుకోవాలని వాళ్ళూ అనుకోవాలిగా." మంత్రి మాటలను బి. తాళ్ సమర్థిస్తూనే "అవును సార్. బాగా చెప్పారు. ఇక్కడే నాదొక డౌటు. మరి ఏ సత్తా లేకుంటే 1958 నుంచి ప్రభుత్వమిచ్చిన రూ 201 కోట్లతోనే 28 బస్సులతో మొదలైన సంస్థ 20వేల బస్సులకు చేరుకున్నదంటారా? ఒకే...ఒకే సార్. దాన్ని వదిలేద్దాం. చివరగా..." బి.తాళ్ ఈ మాట అనగానే 'హమ్మయ్య' అని మంత్రి ఊపిరిపీల్చుకున్నాడు. "సరే అడుగు" అన్నారు. "ఆర్టీసీ నష్టమెంత సార్"

"ఇది తెలీకుండా ఇంటర్వ్యూ చేయడానికెలా వచ్చావయ్యా? రూ 1350 కోట్లు." విలేకరి గాలితీసేలా మంత్రి మాట్లాడాడు. ఏ మాత్రం గ్యాప్ తీసుకోకుండా బి. తాళ్ మరో ప్రశ్న వేశాడు. "మీరు అదనపు సిబ్బందిగా భావిస్తున్న 26 వేల మందిని విఆర్ఎస్ కింద తొలగించేందుకు ఎంత పరిహారం ఇస్తామన్నారు?" అంతే స్పీడుగా "రూ 941 కోట్లు" అని మంత్రి బదులిచ్చారు.

"మరిదాన్ని ఆర్టీసీకే ఇస్తే నష్టాలు పోయి ఉద్యోగాలు నిలుస్తాయని కార్మిక సంఘాలంటున్నాయి. మీ ప్రభుత్వానికి సొంత బుర్ర లేదనీ ప్రపంచ బ్యాంక్ షరతులమేరకు ఆర్టీసీని ప్రయివేటీకరించడం కోసం భారాలుమోపి ఉద్యోగాలకు పంగనామం పెడుతున్నారనీ ప్రజలు భావిస్తున్నారు. నిజమేనా సార్?" మంత్రి కోపంగా "ఏమయ్యా, బి. తాళూ.. మాకు సొంత బుర్ర లేదా? ఎవరయ్యా చెప్పింది. ప్రయివేటు వాళ్ళు ఎక్కొస్తేనే కదయ్యా మాకు చందాలూ మామూళ్ళూ అందేది. అలాంటప్పుడే మీరూ మేమూ చల్లగుండేది. స్వాతంత్ర్యం వచ్చిరాగానే ఈ పనులు మేమే మొదలెట్టాం కదయ్యా? ఈ మాత్రం బుర్ర మాకు లేదనీ, ప్రపంచ బ్యాంకుదేననీ ఎందుకయ్యా మాపై బురద చల్లుతారు?" మంత్రి ఆగ్రహంతో ఊగిపోతుండగానే "థ్యాంక్యూ సార్" అంటూ భేతాళుడు విక్రమార్కుడు అక్కడనుంచి పరుగుతీశారు.

\+ + +

విక్రమార్కుడు, భేతాళుడు వాళ్ళ అసలు రూపాల్లోకి ప్రవేశించగానే భేతాళుడు "ఇప్పుడు చెప్పురాజా! ఒకప్పుడు ఆర్టీసీని ప్రారంభించిన కాంగ్రెస్ వాళ్ళే ఇప్పుడు దానినెందుకు ప్రయివేటీకరించాలనుకుంటున్నారు?" భేతాళుడు ప్రశ్నతో విక్రమార్కునికి దిమ్మతిరిగింది. 'ప్రయివేటు వాళ్ళు ఇన్ని బస్సులకు పెట్టుబడి పెట్టలేని స్థితిలోనే వాళ్ళ లాభాల కోసం అప్పుడు రవాణా రంగాన్ని ప్రజల సొమ్ముతో ప్రారంభించిందనీ, ఇప్పుడు ప్రయివేటు పెట్టుబడులు ఆర్టీసీని కొనగలిగే స్థితికి పెరిగినందున ఏడు జోన్లుగా విభజించి వారికి అమ్మనున్నదనే రాజకీయం ప్రత్యక్షంగా చూసే ప్రజలకే పూర్తిగా అర్థం కాలేదు. ఎక్కడో ఉన్న విక్రమార్కునికెలా అర్థమౌతుంది!'... విక్రమార్కుని మౌనంతో భేతాళుడు మళ్ళీ తుర్రున జమ్మిచెట్టు పైకి చేరాడు. ❑

తెంగ్లీష్

ఆ సమయంలో అకస్మాత్తుగా వీచిన పెద్దగాలికి నా గొడుగు ఎగిరిపోయిందన్న విషయంగానీ, నేను తడిచిపోతున్నాన్న సంగతీగానీ నాకు గుర్తు రాలేదు" అని తన అనుభవాన్ని హుషారుగా గుర్తుచేసుకుందా అమ్మాయి.

డా॥ జె.పి. వైద్య

లక్ష్మణ్... నోనో... 'లక్స్-మ్యాన్'.....!

ఎవరో ఎక్కడో వ్రాసుకున్న పంక్తులు....'చీకటికి మాటలు రావు'... వచ్చివుంటే ప్రకృతిలోనూ, జీవితాల్లోనూ వెలుతురును పుంఖాను పుంఖాలుగా వెదజల్లి ఉండేది....మేధావులు అన్న వాళ్లేమో-

"ఓ వెలుగా! మనుష్యులందరు కళ్లనిండా కోరుకుంటారన్నారని ఎగిరెగిరి మిడిసి పడకు. మనసుల్లో నేను ఎప్పటికీ నిల్చే ఉంటానుగా"

తెలుగు సారు ఈ పంక్తులు చదివి వినిపించి తల ఎత్తి చుట్టూరా గమనించారు ఎవరు స్పందిస్తారో అని...!

"వాట్ సార్...! చీకటి టాకింగ్ ? హౌ ? చీకట్లో పీపుల్స్ టాక్ ? పీపుల్స్ స్లీప్...! బట్ టాకింగ్ వాట్ ? ఇంకా ఏదో మేధావీ అని అంటున్నారూ....! ఆఁ ! వాట్ మేధావి ? మేధావి మూవింగ్ విత్ ఎ 'మేధావి బోర్డ్' ఇన్ ది మెడా?" అనుకోకుండా ఇంగ్లీషు తన జీవితంలో 'కర్త- కర్మ-క్రియ' అనుకునే మేధావి తన మేధస్సును ఇలా ప్రకటించాడు.

ఇది చాలామంది తలలపై నుండి హాయిగా ఎగిరిపోయింది.

"జో బోల్నా హై ఠీక్ తెల్గూ మే ఏడవరా భై' అని ఇంకోసారు తన 'ప్రొటెస్ట్' చెయ్యెత్తి మరీ విన్పించాడు.

'ఇంగ్లీషుకు తండ్రి ల్యాటిన్... తెలుక్కి తల్లి సంస్కృతం. అందువల్ల ఇంగ్లీషు, తెలుగూ కలవ్వేమో అని కొందరికి డౌటులండి బాబూ...అయినా మన తెలుక్కి ఇంకా ఏ తేలూ కుట్టలేదు. ఈ అతి గొప్పలు చెప్పుకునే ఇంగ్లీషు పిచ్చోళ్లకు తప్ప...! హుఁ! ఏ ఛానలైనా చూడండి. మన తెలుగువాళ్లు 'గుడ్ మార్నింగ్.. వెలకం టు యువర్ మోస్ట్ ఫేవరైట్ తెల్గు ప్రోగ్రాం... ఎ డే ఇన్ యువర్ లైఫ్' అంటూ మొదలుపెట్టి చస్తారు. వీళ్లకు మన నన్నయలూ, తిక్కన్నలూ...పోతన్నలూ... తెలవరా ఏమిటీ? మన తెలుగు రచయితలూ, రచయిత్రులూ..కవులూ, కవయిత్రులూ...! ఇంతమంది పుంఖానుపుంఖాలుగా వ్రాసిన తెలుగు అందాలున్నాయన్నది తెలువదా? హే హత విధీ...!" అన్నారు విచారంగా తెలుగు సారూ...

'సై అంటే 'సై-సై' అనే శిష్య పరమాణువు గురువు గారిని చూసి ఆనంద కందోళిత హృదయుడై..తన్మయత్వంగా కళ్లు మూసుకుని...

"ఆహా! దేశ భాషలందు తెలుగు లెస్స" అనేశాడు...

"అరే! ఏతో తెలుగు 'లెస్' బోల్ రా..." అన్నాడు. ఇందాకటి షేర్ షాయరీ దివానా గారూ.. అంతటితో ఆగక కాస్తంత విజృంభించి 'అరే! మియాఁ! క్యా తెల్గూ-ఇంగ్లీష్ లగాయే? హమారే ఉర్దూ మే దేఖోఁ భాయి సాబ్...! క్యా ఖూబ్ సూరత్ 'షేర్' షాయరీ హై....! వా..!వా.. క్యా ఖూబ్ బోలే గాలిబ్ సాబ్..? సునో...!...

'చంద్ తస్వీర్ ఖుతాం చంద్ హసీనోంకే ఖుతూత్

బాద్ మర్నే కే మెరే ఘర్ సే యే సమాం నికలా'



"యా! యా...! సామానుకెళ్లి ఉండొచ్చయ్యా భాయి సాబ్...! కాని, ఇంగ్లీషంటే ఇంగ్లీషే...వాటే వండర్‌ఫుల్ బ్యూటిఫుల్ సాహిత్యా ఇన్ ఇంగ్లీష్...! జస్ట్‌సీ... విలియం షేక్‌స్పియర్....' అని ఏదో ఉత్సాహంగా చెప్పబోతున్న 'ఆంగ్లప్రేమిని'- 'షేరాయన' అడ్డగించారు.

"క్యా ? ఇంగ్లీష్..? విల్యేం షేక్ స్పీర్...! అరె భాయి....! వోతో హమారా షాయర్ హై నా...? ఇంగ్లీషులో రాసిండు... కాని మా వాడే భై...! అస్సలు పేరు 'వలీ మియాఁ షేక్ పీర్' ఇంగ్లీషులో రాసిండు. ఉర్దూలో రాసిండు" అన్నాడు.

ఆ 'షాకింగ్ స్టేట్‌మెంట్'కు 'ఆంగ్లప్రేమి' అదిరిపడ్డాడు.

అజరామరమైన 'షేక్ స్పియర్' .....'షేక్' అయిపోయి ఉండొచ్చు.

హడావుడిగా కదిలాడు తన 'కాన్వెంట్ గోయింగ్' అబ్బాయితో ఆటోవైపు..

అప్పటికే 'ఆటో'లో గుత్తులు గుత్తులుగా 'ఓపెనింగ్' ఉన్న చోట నుంచి తలకాయలో, చేతులో బయట పెట్టు 'కూరి' ఉన్నారు రేపటి 'భావి భారత పౌరులు...'!

"గింత లేటయ్యావేరా ఆటో?" అన్నారెవరో...

"సర్...! నా పేరు 'ఆటో' కాదు... లక్స్-మ్యాన్!" అన్నాడు ఆటోవాడు ఉక్రోషంగా....!

"ఏమిటీ! లక్స్-మ్యానా? విచిత్రంగా ఉందోయ్...' ఆశ్చర్యంగా చూసారు తెలుగు సారూ...

"య్యా...!య్యా...! మై బ్రదర్ నేమ్ 'వెన్-కట్'...! ఫాదర్స్ నేమ్ 'స్మాల్‌మ్యాన్" అన్నాడు ఆటో ఉత్సాహంగా..

"అవును నాయనా...స్మాల్ మ్యాన్' కు ఇంత పెద్దాయన పుట్టాడన్నది తెలియదు. కాని ఆటోలో ఈ చిన్నారులను మరీ టమాటాలూ, వంకాయల్లాగా కూరావు కదయ్యా... ఊపిరాడక...తిప్పలు పడ్తున్నారయ్యా... తమరు వీరావేశంలో 'రంయ్'మని కట్టూ అవి కొడ్తుంటే అల్లాడిపోతారు కదయ్యా ఈ పిల్ల కాయలు...

"రావణాసురుడికి పది తలకాయలట... నువ్వేమో ముందున్న ఇరకాటం సీట్లో అటు అయిదుగురినీ, ఇటు ఐదుగురినీ ఇరికించి కూర్చోబెట్టి మరీ అపర రావణాసురుడిలా ఏమిటయ్యా దబాయిస్తావ్? ఆఁ.. చూస్తే సగం క్లాసు నీ ఆటోలోనే ఉన్నట్టుంది... అవుతల రోడ్డు కూడా కన్పించకుండా అన్ని వైపులా ఈ బ్యాగులేమిటీ? అసలు మా చిన్నారులు క్షేమంగా ఉన్నారంటావా నీ ఆటోలో!" అంటూ గద్దించారు తెలుగు సారూ...

తనను 'రావణాసురుడు' అనడంతో ఆటో 'లక్స్-మ్యాన్' రెచ్చిపోయి టపాటపా చిన్నారులని అవుతలికి ఎత్తి పడేస్తూ ఇవుతలకి వచ్చి 'ఖాకీ షర్ట్' చేతులు పైకి మడిచాడు.

"సార్...! కాలింగ్ మి రావణాసురా? పోలీస్ ఫైనింగ్? హి రావణాసురా! ఆర్టివో ఫెల్లో 'మామూలింగ్'.... హి నరకాసురా...! కానిస్టేబుల్ స్టాపింగ్ అండ్ ఫ్రీ ట్రావెలింగ్. .. హి బకాసురా...! ఐ ? పూర్ ఫెల్లో... నో మనీ ? హౌ లివింగ్? జస్ట్ థింక్? హూ ఈజ్ రియల్ రావణాసురా?" అన్నాడు ఆవేశంగా...

వెనకనుంచి వచ్చిన పెద్దమనిషి అందరినీ తోసుకుని ముందరకు వచ్చి అరిచాడు. "వారీ! ఆటోడా ? నువ్ మా లక్ష్మణ్ కాదురా? చిన్నయ్య కొడుకువి. గింతమంది పోరగాండ్లను నింపి యాడికిపోతావురా...? ఇగో...మీ అత్తమ్మ ఇంగ్లీషు మందులు మింగి చక్కరొచ్చి పడ్డది. గా పోరగాండ్లను దించి అత్తమ్మను దొఖాన్లకు అరిజెంటుగా తీస్కపో బిడ్డా...! నడూ... జల్ది గానీ...!" ❑

ఓ ఊరి కథ

కనువిందు చేసే పెద్దాపురం పాండవుల మెట్ట

చల్లా విశ్వనాథం

దేవస్థానంతో సంబంధం లేకుండా జాతర సమయంలో ప్రతి ఆది, మంగళ, గురు వారాల్లో సంబరాలు నిర్వహిస్తారు. 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వ్యయం అయ్యే ఒక్కొక్క సంబరంలో బళ్ళ వేషాలు, జానపద కళారూపాలు ప్రదర్శిస్తారు.

పెద్దాపురం పేరు చెప్పగానే ఖండాంతరాల్లో ఖ్యాతి పొందిన 'శిల్కు' వెంటనే స్ఫురిస్తుంది. తూర్పు గోదావరి జిల్లాలోని ప్రాచీన గ్రామాల్లో ఒకటయిన పెద్దాపురం వత్సవాయి జగపతుల వంశస్తుల పాలనలో ఉందని చరిత్ర చెబుతోంది. పెద్దాపురం రాజా వత్సవాయి చతుర్భుజ తిమ్మ జగపతి మహారాజ బహుద్దూరు సంస్థానాన్ని స్థాపించి 1555 నుంచి 1607 వరకూ పరిపాలించారు. అనంతరం 1847 వరకూ 12 మంది ఈ సంస్థానాన్ని పరిపాలించారు. 1804లో పెద్దాపురం సంస్థానాన్ని బ్రిటీషు దొరలు స్వాధీనం చేసుకుని ప్రత్యేక అధికారి "కరగ్రాహి"ని తాత్కాలికంగా నియమించారు. 1847 నుంచి పెద్దాపురం సంస్థానం బ్రిటీషు సామ్రాజ్యంలో విలీనం అయింది.

దేవదాసి వ్యవస్థ

పెద్దాపురం మహారాజుల కాలంలో నిర్మించిన అన్ని దేవాలయాల్లో దేవదాసీలను నియమించి వారికి మాన్యాలు, ఏర్పాటు చేశారు. బ్రిటీషు ప్రభువులు ఈ సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత దేవదాసి వ్యవస్థ నిర్మూలనకు అంకురార్పణ జరిగింది. ఆ సంస్థాన రాజుల కాలంలోనే కేశవ పట్టాభి స్వామి ఆలయం నిర్మించారు. పెద్దాపురం మహారాణీ సత్రానికి 540 ఎకరాలు దానంగా ఇచ్చారు. దేవాలయాలకు దేవదాసీలను నియమించారు. ఆ దొరల కాలంలోనే దేవదాసీలు వీధిల్లో పడాల్సివచ్చింది.

మహారాణీ సత్రం

రాచరికాలు అంతరించినా రాజులు, రాణులు కాలగర్భంలో కలిసిపోయినా వారి కాలంలో స్థాపించిన అన్నసత్రాలు మాత్రం నేటికీ కొన్ని కొనసాగుతున్నాయి. రాజా వత్సవాయి రాయజగపతి ద్వితీయ పత్ని బుచ్చి సీతయ్యమ్మ 1828లో నిర్మించిన అన్నసత్రం నేటికీ అన్నార్తుల కడుపులు నింపుతూనే



ఉంది. ఆనాడు సత్రంలో రాజేసిన పొయ్యి ఈనాటికీ ఆరలేదంటే ఆతిశయోక్తి కాదు. మహారాణి దానం చేసిన 555 ఎకరాల్లో ప్రస్తుతం మిగిలిన 457 ఎకరాలపై వచ్చే ఆదాయంతో ప్రతీ రోజు 250 మంది విద్యార్థులకు, 100 మంది పేదలకు అన్నదానం జరుగు తూనే ఉంది.

ప్రకృతి వరప్రసాదం పాండవులమెట్ట

పెద్దాపురానికి పడమర వైపున ఉన్న పాండవుల మెట్ట పర్యాటకులకు కను విందు చేస్తోంది. పెద్దా పురం మహారాజుల కాలంలో కోటకు పడమర వైపున ఉన్న పాండవుల మెట్ట శత్రు సైన్యాలను పసిగట్టే దుర్గంగా ఉపయోగ పడేది. దూరం నుంచే శత్రు సైన్యాలను మెట్టపై ఉన్న కాపలాదారులు పసిగట్టేవారు. ఈ మెట్టకు, కోటకు మధ్య ఉన్న గవ్వల మెట్టపై ఉన్న వారికి నోటి సైగల ద్వారా సమాచారం అందేది. ఆ తదుపరి క్షణంలో ఆ సమాచారాన్ని కోటకు చేరవేసేవారు.

మాతృస్వామిక ప్రతీక మరిడమ్మ

రాష్ట్రంలోనే 37 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే జాతరగా పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర ప్రసిద్ధి చెందింది. మాతృస్వామిక వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన ఈ అమ్మతల్లి వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారి అమ్మగా ప్రసిద్ధి చెందడం విశేషం, 37 రోజల పాటు జరిగే ఈ జాతరలో దేవస్థానంతో సంబంధం లేకుండా జాతర సమయంలో ప్రతి ఆది, మంగళ, గురు వారాల్లో సంబరాలు నిర్వహిస్తారు. 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వ్యయం అయ్యే ఒక్కొక్క సంబరంలో బళ్ళ వేషాలు, జానపద కళారూపాలు ప్రదర్శిస్తారు.

'శిల్కు' వైభవం

పెద్దాపురం శిల్కు పేరు చెబితే దర్జా, హోదాలకు చిహ్నంగా భావించే వారు. తూర్పు గోదావరి జిల్లాలో మొట్టమొదటగా శిల్కు వస్త్రాలు ఉత్పత్తి చేయడమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్టులో కూడా ప్రాముఖ్యత సంతరించుకుంది. లండన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ చేనేత ప్రదర్శనలో పెద్దాపురం వస్త్రాలకు అవార్డు ఇవ్వటం శిల్కు వస్త్రాల తయారిలో ఈ ప్రాంత నైపుణ్యాన్ని పట్టి చూపుతోంది. శిల్కు వస్త్రాలపై వైభవం కనుమరుగయ్యాక కార్మికులందరూ కాటన్ వస్త్రాలు తయారు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం చేనేత సంక్షోభం వలన వేల కార్మికులు పొట్ట చేత్తో పట్టుకుని అనేక మంది వలసలు పోయారు. ఒకప్పుడు చేనేత పట్టణంగా అభివృద్ధి చెందిన పెద్దాపురంలో ప్రస్తుతం అక్కడక్కడా మాత్రమే మగ్గం చప్పుళ్ళు వినిపిస్తున్నాయి ❑

అవీ... ఇవీ

135,000 SETS, 270,000 VOLUMES SOLD.

UNCLE TOM'S CABIN

FOR SALE HERE.

The Greatest Book of the Age.

'అంకుల్ టామ్స్ కాబిన్' రికార్డు

'అంకుల్ టామ్స్ కాబిన్' లేదా ' పేదల బతుకులు ' అన్న నవల అమెరికాలో ఎంతో ప్రాచుర్యం పొందింది. దాని రచయిత్రి హారిట్ బీచెర్ స్టోవ్ తన నవలను మొదట ఒక ప్రచురణకర్త దగ్గరకు తీసుకు వెళ్లిందట. కొన్ని పేజీలు చదివి నవలాంశం వివాదాస్పదం, అందులోనూ ఒక ఆడది రాసిన పుస్తకాన్ని అచ్చువేయటంలో ఎన్నో ఇబ్బందులుంటాయని, తనవల్ల కాదని తిప్పి పంపాడట. ఈ నవల 1852లో తొలిసారిగా అచ్చయింది. తొలి వారంలోనే పదివేల కాపీలు అమ్ముడయ్యాయి. ఏడాదిలో మూడులక్షలు దాటాయి. పదిలక్షల కాపీలు అమ్ముడు పోయిన తొలి అమెరికన్ నవలగా చరిత్ర కెక్కింది. అమెరికాలోని నల్లజాతీయుల దుర్భర జీవితం గురించి ఎంతో అద్భుతంగా వర్ణించిన ఈ నవల ఎన్నో రకాల ముద్రణలు పొందింది. చెట్లు, పొదల మధ్య ఒక చిన్న గుడారం వంటి ఇంట్లో ఐదుగురు నల్లజాతీయులు ఎలా నివశించారన్నది కథా ఇతివృత్తం.

'సెల్' మూలం ఇదం జగత్ !

పాపం రాళ్లు!

దేశంలోని రాళ్లన్నీ
శంఖుస్థాపనలకే ఖర్చయినాయి...
ఇపుడు
ప్రాజెక్టులు కడదామంటే
రాళ్లే దొరకడం లేదు

- రావి రంగారావు



విజ్ఞాన వీచిక

దశమ గ్రహం

ఎస్. వెంకట్రావు

సౌరకుటుంబంలో పదో గ్రహాన్ని కనుగొన్నట్లు గత నెల 30వ తేదీన ఖగోళశాస్త్రవేత్తలు చేసిన ప్రకటన ఒక్క శాస్త్ర ప్రపంచానికే పరిమితం కాలేదు. ప్రజల సంస్కృతి మీద దీని ప్రభావం ఎలా ఉండబోతోంది అన్నది ప్రధాన చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటివరకు నవగ్రహాలు అన్న విషయం మన సంస్కృతిలో భాగంగా మారింది. కాని ఇకపై నవగ్రహాలు అనడానికి వీలులేదంటున్నారు మైక్ బ్రౌన్, చాడ్ ట్రుజిల్లో, డేవిడ్ రాబిన్‌విట్జ్‌లు. వీరు 2003 అక్టోబర్ 21న తమ దూరదర్శనులతో ఆకాశాన్ని చిత్రీకరించినప్పుడు అందులో కదులుతున్న అనేక వస్తువుల్లో మన సూర్యకుటుంబానికి చెందిన ఒక పెద్ద, కొత్త గ్రహం



కూడా దర్శనమిచ్చింది. దీనికి వారు 2003 యుబి 313 అని తాత్కాలికంగా పేరుపెట్టారు. నిజానికి 1930లో తొమ్మిదవదైన ప్లూటో గ్రహాన్ని కనుగొన్న తరువాత శాస్త్రవేత్తలు దశమ గ్రహం గురించి శోధిస్తూనే ఉన్నారు. నెప్ట్యూన్, ప్లూటోలమధ్య ఒక రకమైన కల్లోలం ఏర్పడ్డానికి ఏదో పెద్ద గ్రహమే కారణమై ఉంటుందని అనుకుంటూ వస్తున్నారు. దీనికి ప్లానెట్-ఎక్స్ అని పేరుకూడా పెట్టారు. 1985 నుండి దశమ గ్రహం కోసం అన్వేషణ ఎక్కువైంది. చివరికి ఇప్పుడు అది శాస్త్రజ్ఞులు 'కంట'పడింది. అయితే కనుగొన్న వెంటనే దాన్ని వెల్లడించకుండా ఎందుకు ఇన్నాళ్లు దాచారన్న అనుమానం రావడం సహజమే. నిజానికి ఏ గ్రహాన్నిగాని, గ్రహాలనడుమనుండే గ్రహశకలాలు, ఆస్టరాయిడ్లు, తోకచుక్కలు వగైరాలనుగాని దూరదర్శనులచేత ఫోటోలు తీసినతరువాత అవి నిజంగా ఏమిటో తెలుసుకోవడం ఒక పెద్ద యజ్ఞమే. కొన్ని మాసాలు, సంవత్సరాలు పరిశోధించి, విశ్లేషించి గాని వాటి అనుపానులు తెలుసుకోలేరు. ఇప్పుడు ఈ దశమ గ్రహానికి సంబంధించికూడా ఇంకా నిర్ధారించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. కాని ఈ లోగా ఖగోళశాస్త్రవేత్తల వెబ్‌సైట్‌లోకి ఎవరో హాకర్లు ప్రవేశించి తమ డేటా అంతా లాగేస్తున్నారన్న అనుమానం వచ్చి వారు, ఉడికీ ఉడకని అన్నాన్ని వడ్డించినట్లు, తమ పరిశోధనా ఫలితాలను కొంచెం ముందుగానే వెల్లడించారు. ఈ దశమ గ్రహానికి అంతర్జాతీయ ఖగోళశాస్త్ర యూనియన్ త్వరలో ఒక 'మంచి'పేరు పెడుతుందని ఆశిద్దాం. కాని ఈలోగా మనం "నవగ్రహాలు" అన్న మాట వదిలిపెట్టి "దశగ్రహాలు" అనాల్సి వస్తుందే... అక్కడే వస్తుంది తంటా.

మన పంచాంగమేమంటుందో మరి!

నవగ్రహాలు అనగానే సూర్యుని చుట్టూ తిరిగే "బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో"లు మన మనసుల్లో టక్కున మెదులుతాయి. వీటిలో ఒక్కోగ్రహానికి ఒక్కో ప్రత్యేకత. ఎర్రని, బుల్లి బుధుడు, తేజోవంతమైన శుక్రుడు, అంగారకుని మీది కాలువలు, గురుగ్రహంమీది పెద్ద మచ్చ, శని గ్రహం చుట్టూ రింగులూ ఇలా ప్రతి ఒక్క గ్రహానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. పిల్లలకు పాఠశాలల్లో బోధిస్తోంది ఈ నవగ్రహాల గురించే. మన సంస్కృతిలో మమేకమైన రూపం, మన సాహిత్యంలో తరతరాలుగా అంతర్భాగం అయిపోయిన విషయం అదే. సంస్కృతి అంటే ఇక్కడ అర్థం ఆధునిక మానవ సంస్కృతిగురించే. కాని ఆదికాలం నుండి వస్తున్న భారతీయ పంచాంగాలు, జ్యోతిష్య'శాస్త్రాల్లో' చెప్పే నవగ్రహాలకూ, ఖగోళవిజ్ఞాన శాస్త్రం చెబుతున్న నవగ్రహాలకూ తేడా ఉంది. మనవాళ్ల పంచాంగంలో నవగ్రహాలు నిజంగా గ్రహాలు కావు. బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని- మాత్రమే మన పంచాంగ నవగ్రహాల్లో నిజమైన గ్రహాలు. ఇందులో చెప్పే సూర్యుడు, చంద్రుడు ఆధునిక పరిజ్ఞానంలో గ్రహాలుగా చెప్పడానికి లేదు. సూర్యుడు గ్రహం కాదు, ఒక స్వయం ప్రకాశక నక్షత్రం. చంద్రుడు కూడా గ్రహం కాదు అది భూమి చుట్టూ తిరిగే ఉపగ్రహం. ఇక జ్యోతిష్యశాస్త్రంలో చెప్పే రాహువు, కేతువు నిజంగా గ్రహాలు కావు. మిథ్య గ్రహాలు. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం మన జ్యోతిష్శాస్త్రంలో భూమి కేంద్రంగా ఉండి నవగ్రహాలు, నక్షత్రాలు దాని చూట్టూ తిరుగుతాయి. ఇది ఏనాడో వేలాది ఏళ్ల క్రితం మానవుని విజ్ఞానం వికసించని రోజుల్లో ఏర్పడిన అభిప్రాయం. కాని విశ్వానికి భూమి కేంద్రం కాదని, భూమితో సహా తొమ్మిది గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని, ఈ విశ్వంలో మన సూర్యునివంటి స్వయం ప్రకాశక నక్షత్రాలు కోటాను కోట్లుగా ఉన్నాయని ఖగోళశాస్త్రం చెబుతోంది. అందువల్ల ప్రాచీన జ్యోతిశ్శాస్త్రమా, లేక ఆధునిక ఖగోళశాస్త్రమా... దేన్ని నమ్మాలి అంటే మనం ఖచ్చితంగా శాస్త్రీయమైన ఖగోళ శాస్త్రాన్నే నమ్మాలి.

'దశమ గ్రహాయనమః' అందామా?!

కాని అసలు విషయం పదో గ్రహం గురించి కదా! సూర్యునినుండి అత్యంత దూరంగా ఉండే గ్రహం ఇది. ప్లూటోలాగే మంచుగ్రహం. కాని ప్లూటోకన్నా చాలా పెద్దది. ఇంత పెద్ద గోళం కాబట్టి ఇది ఖచ్చితంగా గ్రహమేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ దశమ గ్రహంతోబాటు రెండు రోజుల వ్యవధిలో మరో రెండు పెద్ద గోళాలను కూడా సుమారు అదే ప్రాంతంలో, అంటే సూర్యునికి అతి దూరంలో ఉన్న 'క్యూపర్ బెల్ట్' అనే గ్రహశకలాల ప్రాంతంలో కనుగొన్నారు. వీటికి శాస్త్రవేత్తలు 2003 ఇఎల్61, 2005ఎఫ్‌వై9 అని నామకరణం చేశారు. ఈ రెండు గోళాలు దశమ గ్రహం కన్నా చాలా చిన్నవి. అలా అని అవి గ్రహశకలాలో, ఆస్టరాయిడ్లో కావు. ఒక నిర్దిష్ట పరిమాణం ఉన్న పదార్థగోళాన్ని మాత్రమే శాస్త్రవేత్తలు గ్రహంగా పరిగణిస్తున్నారు. మిగిలినవాటిని, గ్రహశకలాలుగానే పరిగణిస్తున్నారు. ఆ విధంగా చూసినప్పుడు సూర్యునికి అతి దూరంగా ఉన్న అతి చిన్న గ్రహం ప్లూటో, అసలు గ్రహమే కాదని చాలామంది శాస్త్రవేత్తల అభిప్రాయం. దీని మీద చాలా వాదోపవాదాలు జరిగాయి. రెండేళ్ల క్రితం ప్లూటోకు దగ్గరలోనే ప్లూటోకన్నా కొంచెం చిన్నది, గ్రహశకలంకన్నా పెద్దది అయిన ఒక గోళాన్ని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. దీనికి 'సెడ్నా' అని పేరుపెట్టారు. సెడ్నా గ్రహానికుండాల్సిన పరిమాణంకన్నా చిన్నది కనుక దాన్ని గ్రహంగా గుర్తించకుండా చిరుగ్రహం (ప్లానెటోయిడ్) గా పేర్కొంటున్నారు. ఆ గీటురాయితో చూసినప్పుడు ప్లూటో కూడా గ్రహం కాదని అంగీకరించిన శాస్త్రవేత్తలు మరి నవగ్రహాలనుండి దాన్ని

తీసివేయాలన్న డిమాండును మాత్రం అంగీకరించలేదు. వారు చెప్పిన కారణం-మన సంస్కృతిలో నవగ్రహాలు అన్నది బలంగా ముద్రపడింది, ఇప్పుడు దాన్ని మార్చితే గందరగోళం అవుతుంది అని. మరి ఇప్పుడు ఈ దశమ గ్రహం రంగంలోకి వచ్చాక వారు చెప్పిన సంస్కృతి ఏమవుతుంది? 'నవగ్రహ సంస్కృతి'ని రక్షించేందుకు ఇప్పుడు ప్లూటోను గ్రహాల లిస్టులోనుండి తొలగిస్తారా లేక 'దశగ్రహ సంస్కృతి'కి అలవాటు పడతారా? వేచి చూడాల్సిందే!

కొత్త పుస్తకాలు

కథకులకు కరదీపిక

"తెలుగు కథకులు కథన రీతులు" పేరుతో వంద మంది తెలుగు కథకులను పరిచయం చేస్తూ, వంద వ్యాసాలను సింగమనేని నారాయణ సంకలనం చేశారు. అర్థాంతరంగా దూరమైన వ్యక్తి తెలుగు సాహిత్యంలో తనదంటూ ఒక ముద్రేసిన కథకు రూపకల్పన చేసింది రాజారాం అయితే, చివరిదాకా నడిపించింది సింగమనేని.

ఈ సంకలనంలో మొదటి వ్యాసమే పాఠకులనాలోచింపచేస్తుంది. 'శారద'గా పాఠకలోకానికి పరిచయమైన కీ॥శే॥ నటరాజన్ జీవిత విశేషాలు చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. తమిళనాడులో పుట్టి తెలుగు సాహితీవనంలో కథల పూవుల్ని పూయించారు నటరాజన్. "ఈ మద్రాసు మీదీ కాదు, మాదీ కాదు. డబ్బున్న వాడిదే సార్ ఈ పట్నం" అని శారద 1948లో ఓ పాత్ర ద్వారా చెప్పించిన మాట నేటికీ వర్తిస్తుంది.

బండినారాయణ స్వామి కథలను పరిచయం చేస్తూ గుడిపాటి వ్యక్తీకరించిన భావాలు ఆమోదయోగ్యంగానేగాక ఆలోచింపదగ్గవిగా ఉన్నాయి. ఒక రచన సరైన కోణంలో పాఠకుణ్ని చేరాలంటే విమర్శ అవసరమే అన్నంతగా ఈ వ్యాసాలున్నాయి. కుప్పిలిపద్మ కథల్లో పాత్రలు పరిధికి మించి ప్రవర్తించే తీరును పరిశీలనాత్మకంగా విమర్శించిన విధానం పాఠకుణ్ని కథల దగ్గరికి తీసుకుపోతుంది.

"జ్ఞాపకాలు వేధిస్తాయేగాని ఆప్యాయంగా పలకరించవు" అన్న అఫ్సర్ కవితాపాదాల్ని సందర్భానుసారంగా గుర్తు చేస్తూ "స్వామి" కథల్లోని కథనాన్ని పాఠకుని కళ్లెదుట ఆవిష్కరించాడు గుడిపాటి. సుదీర్ఘ సాహిత్యాధ్యయనానుభవంతో కథలు రాస్తున్న ముదిగంటి సుజాతారెడ్డి కథల్నీ, కథన రీతుల్నీ పరిచయం చేసిందీ వ్యాసం. "సుజాతారెడ్డి సమాజం పట్ల, మానవ సంబంధాల పట్ల, రాజ్యం పట్ల, సమాజంలోని ఆర్థిక అసమానతలపట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉంది" అన్న వ్యాసకర్త అంచనాలతో పాఠకులు ఏకీభవిస్తారనడంలో సందేహం లేదు. ఇంకా ఈ పుస్తకంలో అల్లం రాజయ్య, జంగయ్య వంటి తెలంగాణా మట్టి వాసనలను నింపుకున్న కథకుల్ని, వారి కథనరీతుల్ని, రాళ్ళ మధ్య గడిచే జీవితాల్ని చూపించిన శాంతి నారాయణ, అప్పలనాయుడు వంటి కథకుల కథనరీతుల్ని చూడొచ్చు. నేటితరం కథకులకీ సంకలనమొక కరదీపికలాంటిదని చెప్పొచ్చు.

మొత్తానికి వందేళ్ల తెలుగు సాహిత్యాన్ని మోసుకొచ్చిన కథకులందరినీ కాకపోయినా కొందరినైనా నేటి సాహిత్యాభిమానులకందించిన సంకలనకర్త అభినందనీయుడు. కాకపోతే మిగిలిపోయిన కథకులకు సంబంధించిన పేర్ల జాబితానూ అందిస్తే మరింత బాగుండేది.

సైదులు ఐనాల



తెలుగు కథకులు

కథన రీతులు

సంకలనం : సింగనేని నారాయణ

వెల 100/-

పేజీలు : 240

కాపీలకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అన్ని బ్రాంచీలలో...



ఛేంజ్ అండ్ రెలెవెన్స్

రచన: కేతు విశ్వనాథరెడ్డి,

పేజీలు: 98, వెల: రూ.150/-

ప్రతులకు: ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచీలలో.

ప్రజాశక్తి ఆంగ్ల ప్రచురణ

"ఛేంజ్ అండ్ రెలెవెన్స్"

తెలుగు సాహిత్యరంగంలో కథకుడు, నవలాకర్త, వ్యాసకర్త, సమీక్షకుడు, అనువాదకుడు, విద్యాపరిశోధకుడు అయిన కేతు విశ్వనాథరెడ్డి ఆంగ్లంలో రాసిన పుస్తకం "భాషా బోధన, విద్యలో మార్పులు-ప్రాసంగికతలు". దాన్ని ప్రజాశక్తి బుక్ హౌస్ తన ప్రచురణగా విడుదల చేసింది. తెలుగు భాష దాని మూలాలు, అభివృద్ధి, కాలానుగుణ మార్పులు ఉదాహరణగా తీసుకుని రాసిన పుస్తకం అది. మన భాష, మన విద్య గురించి మనకే కాకుండా తెలుగేతరులకు కూడా తెలియపరిచే బృహత్తర ఆశయంతో ఇంగ్లీషులో రాశారు. ఈ పుస్తకంలో దూరవిద్యలో భాషాబోధనా సమస్యలు, ప్రాంతీయభాషలో రాయడం, కాలేజీల్లో-విశ్వవిద్యాలయాల్లో సిలబస్‌ను ఆధునికీకరించడం, స్థలాలూ-పేర్లు వెనుక ఉన్న సాంప్రదాయాలు, విలువలు, గ్రామీణ విద్య కొరకు ప్రసారమాధ్యమాలు, టెలీ ఎడ్యుకేషన్-క్లాస్‌రూమ్ విద్య భారతదేశ అనుభవాలు...ఇలా ఎన్నో అంశాలు ప్రామాణికంగా రాసిన విషయాలు ఉన్నాయి. ఈ పుస్తకం వల్ల భాష తదితర అంశాలపై పరిశోధనాత్మకమైన అంశాల ప్రచురణ అనే ప్రయోజనం నెరవేరింది. అదే సమయంలో మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనేక భాషా-సాంస్కృతిక-భౌతికపర పార్శ్వంపర్యత గురించి తెలుగేతరులకు చాటిచెప్పడమూ అయింది. ఈ పుస్తకం తెలుగువారితో సహా అందరూ చదువతగ్గది.

- శంకర్

శరత్ సాహిత్యం

రెండవ సంపుటం

శ్రీకాంత్ (నవల)

వెల :170/-, పేజీలు : 464

కాపీలకు: విశాలాంధ్ర బుక్‌హౌస్,అన్ని బ్రాంచీలలో...

నిరంతరాన్వేషణ

నిత్యసంచారి, నిరంతరాన్వేషి శ్రీకాంత్ బాబు యాత్రానుభవాల జీవితగాథే "శ్రీకాంత్" నవల. బెంగాలీ సాహితీవేత్త శరత్‌బాబుగా మనం పిలుచుకునే శరత్‌చంద్రచటర్జీ. "దేవదాసు" అనే తెలుగు, హిందీ సినిమాగా తీసింది శరత్ రచననే. వివిధభాషల్లోకి అనువాదంచేయడంతో ఈ బెంగాలీ బాబూ అందరివాడయ్యాడు. అన్ని భాషల్లోనూ అజరామరంగా వెలుగొందిన "చరిత్రహీనులు"లాంటి రచనల రచయిత శరత్‌బాబు. శరత్‌సాహిత్యం సంపుటాలుగా విశాలాంధ్ర వారు ప్రచురిస్తున్నారు. రెండవ సంపుటంగా ఈ నవలను పునర్ముద్రించారు.

ఆ నవలలోని శ్రీకాంత్ సాంప్రదాయ ఉన్నత కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో సాహసాలపట్ల ఆకర్షితుడై చేసిన పనులు గగుర్పాటును కలిగిస్తాయి. యవ్వనంలో శ్రీకాంత్‌కు హఠాత్తుగా జమీందారీ స్నేహితుడి నుండి వేటకు పిలుపొస్తుంది. దాంతో తర్వాత భాగం ప్రారంభమవుతుంది. అక్కడ శ్రీకాంత్‌కు అన్నపూర్ణ అక్కయ్య-రాజ్యలక్ష్మి-అభయ-పూంటే-కమలలు తారసపడతారు. ఒక్కొక్కరిదీ ఒక్కోకథ. స్త్రీ ఎక్కడికెళ్లినా ఆచారాలు-సంప్రదాయాలనే సంకెళ్లతో బంధీ అవుతోంది. అణచివేతకు గురవుతోంది. వివాహం కాకపోతే ఒక సమస్య వివాహమైతే ఇంకో సమస్య. బర్మాలో స్త్రీల స్వతంత్ర్య జీవనం- శ్రమించే స్వభావం, ముగ్గురు బర్మాస్త్రీలు నడిదార్లో ఒక యువకుణ్ని చావబాదుతున్న దృశ్యాలను చూసిన శ్రీకాంత్ "మన స్త్రీలింత ధైర్యంగా ఉండే రోజెప్పుడొస్తుందా" అని చింతిస్తాడు. నిజమైన దేశం చూడాలంటే దేశాటన చేయకతప్పదని భావిస్తాడు. తాను తిరిగిన ప్రదేశాలను, అక్కడి మనుషులను చూసి దిగాలు పడిపోతాడు. ఎంత దుర్భరమైన పరిస్థితో ఇప్పుడు తలచుకుంటే చదువుతున్న మనకూ ఆశ్చర్యమేస్తుంది.

శ్రీకాంత్ అన్వేషణ, ఆలోచనావిధానం ఎంతకూ అంతుబట్టవు. స్త్రీలపట్ల, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడానికి అన్నపూర్ణ అమాయక జీవితమే చివరిదాకా ప్రేరణగా నిలుస్తుంది. నిజానికి శ్రీకాంత్ జీవితాన్ని రచయిత ఆత్మకథగానే చెప్పుకుంటారు. అయితే ఈ ఆత్మకథ సరైన ప్రణాళిక లేకుండా అప్పుడప్పుడు తన జ్ఞాపకాలుగా రాసుకుంటూపోవడం వల్ల నవల ఎంత హఠాత్తుగా ప్రారంభమవుతుందో అంత హఠాత్తుగా ముగిసిపోతుంది. "శ్రీకాంత్" నవల తెలుగు రచయితల మీద ఎనలేని ప్రభావం చూపింది.

-కె.పి. అశోక్ కుమార్

వెజిటబుల్ బాల్స్

కావలసిన వస్తువులు

బంగాళాదుంపలు	:	పావు కిలో
బఠాణీలు	:	ఒక కప్పు
క్యారెట్ ముక్కలు	:	ఒక కప్పు
బీన్స్ ముక్కలు	:	ఒక కప్పు
పచ్చిమిర్చి	:	నాలుగు
బ్రెడ్	:	చిన్న ప్యాకెట్
కొత్తిమీర	:	ఒక కట్ట
నిమ్మరసం	:	ఒక టేబుల్ స్పూన్
ఉప్పు	:	తగినంత
నూనె	:	వేయించడానికి

తయారుచేసే విధానం

బంగాళాదుంపలను, బఠాణీలను మెత్తగా ఉడికించుకోవాలి. క్యారెట్ ముక్కలను, బీన్స్ ముక్కలను మామూలుగా ఉడికించాలి. ఇవన్నీ చల్లారిన తరువాత ఒక గిన్నెలోకి తీసుకొని మెత్తగా చేయాలి. దీనికి ఉప్పు, పచ్చిమిర్చి, కొత్తిమీర వేసి కలపాలి. ఒక గిన్నెలో మంచినీళ్ళు తీసుకొని ఒక్కో బ్రెడ్ ముక్కను ముంచి వెంటనే తీసి నీరు పిండేసి మామూలుగా చేయాలి. అందులో ముందుగా తయారుచేసిన మిశ్రమాన్ని చిన్న ముద్దగా చేసి పెట్టి గుండ్రంగా చుట్టాలి. ఇలా అన్నీ తయారుచేసి బాండీలో నూనెపోసి కాగనిచ్చి అందులో వేసి గోల్డ్‌కలర్ వచ్చేలా వేయించి తీయాలి.

రుచి

కొబ్బరి హల్వా

కావలసిన వస్తువులు

కొబ్బరి కాయ	:	ఒకటి (ముదురుగా ఉండాలి)
బియ్యం	:	పావు కిలో
నెయ్యి	:	పావు కిలో
పంచదార	:	పావు కిలో
యాలకులు	:	నాలుగు
జీడిపప్పు	:	పది
కిస్‌మిస్	:	పది

తయారుచేసే విధానం

ముందుగా కొబ్బరికాయను తురుముకోవాలి. జీడిపప్పును, కిస్‌మిస్‌ను నేతిలో వేయించుకోవాలి. యాలకులను పొడి చేసుకోవాలి. బియ్యం నాలుగు గంటలు నీటిలో నానబెట్టాలి. బియ్యాన్ని మెత్తగా రుబ్బి అందులో కొబ్బరి కోరు వేయాలి. పొయ్యిమీద మందపాటి గిన్నె పెట్టి పంచదారను తీగపాకం పట్టాలి. రుబ్బుకున్న పిండిని కొబ్బరితో సహా వేసి అడుగు అంటకుండా కలుపుతూ ఉండాలి. దగ్గర పడిన తరువాత నెయ్యివేసి కలపాలి. ఇందులో యాలకుల పొడి వేసి కలపాలి. ఒక పళ్ళానికి నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని అందులో పోసి సమంగా పరచాలి. దీనిపై జీడిపప్పు, కిస్‌మిస్‌ను అలంకరించాలి. ఆరిన తరువాత మనకు ఇష్టమైన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి.

- పి. జ్యోతి



ఏనుగు ముక్కు

చూటీ

జంతువులన్నిటిలోకి పొడవాటి ముక్కు దేనికుంది? ఆ... మీరనుకున్నట్టు ఏనుగుకే. ఈ ఏనుగు ముక్కుకు సంబంధించి ఒక చిన్ని కథ వుంది చెప్పకుందామా!

అనగనగా ఒక ఏనుగు పిల్ల వుండేది. అది చాలా చిన్నగా, ముద్దుగా వుండేది. దానికి చాలా చిన్ని తొండం (అదేనర్రా... ముక్కు) వుండేది. దీనికే కాదు అప్పడు ఏనుగులన్నిటి ముక్కు కూడా అలాగే చిన్నగా వుండేది.

ఆ ఏనుగు పిల్లను ప్రశ్నల పుట్ట అనొచ్చు. ఎందుకంటే దానికి అన్నీ అనుమానాలే. ఎప్పడూ ఏదో ఒక ప్రశ్న వేస్తుంటుంది.

ఏనుగుపిల్ల ఒకసారి నెమలి దగ్గరకెళ్లి 'నీ తోక ఈకలు అంత పొడవుగా ఎందుకుంటాయి?' అనడిగింది. మరోసారి తన ఇంటిమీదగా వెళుతున్న జిరాఫీని ఆపి మరీ 'నీ వంటిమీది చుక్కలు ఎలా వచ్చాయి?' అని అడిగింది. ఇంకోసారి నీటిగుర్రం కనిపిస్తే... 'నీ కళ్లు ఎర్రగా ఎందుకుంటాయి?' అని ప్రశ్నించింది. మరోసారి మామిడి చెట్టుమీద కూర్చుని తియ్యగా పాడుతున్న కోకిలను చూచి 'అంత మధురంగా ఎలా పాడగలుగుతున్నావ్?' అని అడిగింది.

ఇలా కనిపించిన అందరినీ ప్రశ్నల మీద ప్రశ్నలు వేసే ఏనుగు పిల్లకు ఓసారి విచిత్రమైన అనుమానం వచ్చింది. 'అసలు మొసలి ఏం తింటుంది?' అన్నదే ఆ అనుమానం. ఎవరూ దాని అనుమానాన్ని తీర్చలేకపోయారు. ఓసారి వడ్రంగి పిట్ట కనిపించి 'అదిగో... దూరంగా కనిపించే నది దగ్గరకు వెళ్లు. అక్కడ ఓ ముసలి మొసలి వుంది. అదైతే సరిగ్గా చెప్తుంది' అనేసి వెళ్లిపోయింది.

ఇంకేమాత్రం ఆలస్యం చెయ్యకుండా ఏనుగుపిల్ల బోలెడన్ని చెరుకుగడలను, అరటిపళ్ల గెలలను తీసుకుని నది దగ్గరకు ప్రయాణమయ్యింది. మధ్యలో ఓ కోతి కనిపించి 'ఏంటి చెరుకుగడలు, అరటిపళ్ల గెలలు తీసుకుని బయలుదేరావ్? చుట్టాలింటికి వెళుతున్నావా?' అనడిగింది.

'కాదు. మొసలి ఏం తింటుందో తెలుసుకోవాలని వుంది. అందుకని అదిగో ఆ నది దగ్గరకు వెళుతున్నాను. అక్కడ ఓ ముసలి మొసలి వుందంట. దాన్నడిగి తెలుసుకుందామనుకుంటున్నాను. ఇక చెరుకుగడలు, అరటిగెలలంటావా! మధ్యలో ఆకలేస్తే తినడానికే' అంటూ ముందుకు కదిలింది మెల్లగా.

అలా మెల్లగా నడుచుకుంటూ... నడుచుకుంటూ... నది దగ్గరకు చేరింది ఏనుగుపిల్ల. దానికి ఎంతకీ మొసలి కనిపించలేదు. నది దగ్గరగా వెళ్లి చూసింది. ఎవ్వరూ కనిపించలేదు ఒక దుంగలాంటి జీవి తప్ప. ఏనుగుపిల్ల చూసే సమయానికి అది కళ్లు మూసి తెరుస్తూ వుంది. ఏనుగు పిల్ల దానివైపు తిరిగి ఎంతో వినయంగా 'ఏవండీ! ఇక్కడ ఒక ముసలి మొసలి వుండాలి. మీకేమైనా కనిపించిందా?!' అని అడిగింది.

దానికి అది మరోసారి కళ్లు ఆర్పి తోకను నీళ్లలోంచి బయటపెట్టి 'నేనే ఆ ముసలి మొసలిని. ఏంటో చెప్ప' అంది హుందాగా.

దానికి ఏనుగు పిల్ల ఎంతో సంతోషంగా 'హేయ్! నేను నీకోసమే ఇన్ని రోజులుగా వెతుకుతున్నాను. నువ్వు ఏం తింటావు?' అంది వెంటనే.

'చెప్తానుగానీ ఇలా దగ్గరగా రా!' అంది మొసలి నవ్వుతూ. తనను దీవిస్తుందనుకున్న ఏనుగుపిల్ల మెల్లగా మొసలి నోటి దగ్గర తన చిన్ని తొండం పెట్టింది. అంతే అదే మంచి సమయమనుకున్న మొసలి ఏనుగుపిల్ల తొండాన్ని తన నోటితో పట్టుకుని వెనక్కి గుంజసాగింది. దాంతో ఏనుగుపిల్ల భయపడిపోయింది. బాధతో తన బుజ్జి తొండాన్ని వదిలించుకోవాలని వెనక్కి లాగసాగింది. మొసలేమో ఏనుగుపిల్లను నీళ్లల్లోకి లాగాలని చూసింది. ఇలా రెండిటి మధ్య చాలాసేపు పోరు జరిగింది. ఏనుగు ముక్కు పొడవుగా సాగి, గాయపడి రక్తం కారసాగింది. ఇంక తనకు అదే చివరి రోజని ఏనుగుపిల్ల భయపడిపోయింది. చివరిగా తన బలమంతా వుపయోగించి వెనక్కి గుంజుకుంది. అదే సమయానికి మొసలి పట్టు సడలింది. దాంతో ఏనుగుపిల్ల విసురుగా వెనక్కి పడిపోయింది. దాంతో దాని నడుము విరిగినంత పనైంది. ఎలాగోలా మొసలి బారినుంచి తప్పించుకుని పొడవుగా సా....గి.....న ముక్కుతో ఇల్లు చేరింది. పొడవు తగ్గడానికి పాపం అరటి ఆకులలో తొండాన్ని చుట్టుకుని పడుకుంది. అలా ఎన్ని రోజులు గడిచినా సా....గి.....న దాని ముక్కు పొడవు తగ్గనేలేదు. పైగా ఆ తర్వాత దానికి పుట్టిన ఏనుగులన్నిటి ముక్కు అలా పొ...డ....వు...గానే వుంది.